

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 11, జులై, 2023 16 పేజీలు


## వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష



8లో.. పీఓ అంకిత్

# నీ కమీషన్ల కథలు తేలుస్తా రాజయ్యా



2 లో..

- రిజర్వాయర్‌లో టీఎంసీలంటే రాజయ్యకు తెలియదు
- రాజకీయం నాతో చెయ్యి నా కుటుంబంతో కాదు
- వైఎస్ హయాంలో ఎన్‌కౌంటర్లు జరిగాయి
- ఎమ్మెల్యే రాజయ్యపై ఎమ్మెల్సీ కడియం ఫైర్

## ప్రజావాణిలో వినతులు స్వీకరణ



16లో..






# కడియం వాళ్ల అమ్మ పద్మశాలి

- బైండ్ల కులంలో పెరిగి ఎస్సీగా మారాడు
- రేవంత్‌రెడ్డితో మిలాఖత్ అయ్యాడు
- శ్రీహరి మాదిగలను శత్రువులుగా చూశాడు
- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



16లో..






# ఆర్టీవో స్థలాలు కబ్జా

- ఆర్‌టివో స్థలాలపై కన్నువేసిన కబ్జాదారులు
- తప్పుడు దస్తావేజులతో అక్రమ రిజిస్ట్రేషన్లు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- కబ్జాదారుల చేతుల్లో మోస పోతున్న బాధితులు



2 లో..


వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



# నీ కమీషన్ల కథలు తేలుస్తా రాజయ్యా

**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే రాజయ్య తీసుకున్న కమీషన్ల కథలు తేలుస్తానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్‌కేంద్రంలోని కెఆర్.గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. తాను 1994నుంచి 2004వరకు టీడీపీలో మినిష్టర్‌గా ఉన్నానన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న హయాంలో ఎక్కువ ఎన్‌కౌంటర్లు జరిగాయని పేర్కొన్నారు. 2004 నుంచి 2014వరకు రాజయ్య ఎక్కడున్నావని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయని దానికి తనను ఎన్‌కౌంటర్ల సృష్టికర్త అని రాజయ్య అనడాన్ని ఆయన ఖండించారు. తనకు వేలకోట్ల ఆస్తులు ఉన్నాయని అంటే తనకు నవ్వొస్తుందన్నారు. ఎమ్మెల్సీ రాజన్న ఏదో ప్రెస్టేషన్‌లో మాట్లాడుతున్నాడని, తన ఆస్తుల వివరాలతో తనకు రేపు పత్రికాముఖంగా తెలియపరిస్తే ఆ ఆస్తిని అంతా నియోజకవర్గం దళితులకు రాసి ఇస్తానని పేర్కొన్నారు. రాజయ్య నీకు వారం రోజుల డెడ్‌లైన్ పెడుతున్నా ఆధారాలతో రావాలని మళ్లీ వారానికి ప్రెస్‌మీట్ పెడుతా లేదంటే రాజయ్య తనకు క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. 2003లో తాను భారీ నీటిపారుదల శాఖమంత్రిగా ఉన్నప్పుడు రిజర్వాయర్ కట్టానని ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు చేశానని, తాను అభివృద్ధి చేయని గ్రామం ఏదో చెప్పాలన్నారు. నియోజకవర్గంలో చాలా రిజర్వాయర్‌లు ఉన్నాయని చెప్పకుంటున్న రాజయ్య నీకు టీఎంసీలు అంటే తెలుసా, ఎంత కెపాసిటి ఉంటుందో తెలుసా అని ఎద్దేవా చేశారు. కడియం శ్రీహరి తొమ్మిదేళ్ల నుంచి నియోజకవర్గంకు రావడం లేదని అంటున్నావు తాను ఏ గ్రామానికి పోలేదో చెప్పాలన్నారు. రాజయ్యకు కడియం శ్రీహరి అంటే భయం అందుకే రాజయ్య పార్టీ కార్యక్రమాలకు పిలువలేదని పత్రికాముఖంగా కూడా చెప్పానని గుర్తుచేశారు. సోడషపల్లిలోజరిగిన కార్యక్రమంలో కేటీఆర్ ఎవరిని పొగిడిండో తెలియదా అని అన్నారు. మూడు దశాబ్దాల కాలంలో ఏ ఒక్కరినైనా మోసం చేసి ఏ ఒక్కరికైనా పదవి ఇచ్చి వారి వద్దనుంచి తాను డబ్బులు తీసుకున్నానని చెబితే నియోజకవర్గం నుంచి వెళ్లిపోతానని తిరిగిరానని అన్నారు. రాజయ్య నవ్వు బీఫారాలు అమ్ముకోలేదా, పదవులు అమ్ముకోలేదా, దళితబంధు పేరుమీద వందలమంది వద్ద డబ్బులు వసూలు ఏయలేదా వారు పుస్తెలుతాళ్లు అమ్ముకుని నీకు ఇవ్వలేదా అని ఆరోపించారు. సమయం వస్తే పనులిచ్చి డబ్బులు ఇచ్చిన వారిని దళితబంధ డబ్బులు ఇచ్చినవారిని, పదవులకు డబ్బులు ఇచ్చిన వారిని ఒకరోజు తీసుకొస్తా ప్రెస్‌మీట్ పెట్టిస్తానని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ రాజయ్యను చేసే వంద తప్పుల కొరకు చూస్తున్నారని, నా తల్లిని, బిడ్డను తిడుతావన, నీకు లేదారా తల్లి బిడ్డలు అని నిప్పులు చెరిగారు. రాజయ్య నీకుటుంబం గురించి మాట్లాడితే ఉరివేసుకుంటావని తనకే గాక తన బిడ్డకు కూడా భయపడుతున్నావ్‌రా భయ్ అని విమర్శించారు. ప్రజాప్రతినిది అంటే రోల్‌మోడల్‌గా ఉండాలి నీచంగా మాట్లాడకూడదని నియోజకవర్గ ప్రజలు నీ వెంటే ఉంటే ఇంకా భయమెందుకు రాజన్న అన్నారు. పల్లెనిద్రకు పోతే గ్రామ గ్రామాన నిన్నుఎందుకు నిలదీశారు. నిన్ను ఎందుకు వెళ్లగొట్టారని ప్రశ్నించారు. రాజయ్య తనకు తమ్ముని లాంటోడని, మా అమ్మ 93సంవత్సరాలు ఉంటుంది అమ్మను ఎలా అంటావ్‌రా అని అన్నారు. తాను ఈరోజు వివరణ ఇచ్చుకోకపోతే తప్పుడు సంకేతం పోతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చినా వారికి ఖచ్చితంగా పనిచేస్తాను, గులాబీజెండా ఎగురవేస్తానని కడియం తెలియచేశారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, ఎడ్ల వెంకటస్వామి, పోగుల సారంగపాణి, అనుమాల మల్లేశం, గాదె చంద్రయ్య, బూర్ల లత, రజాక్‌యాదవ్ పాల్గొన్నారు.

# ఆర్‌టివో స్థలాలు కబ్జా



**వరంగల్ జూలై10 ప్రభాతవార్త:**
వరంగల్ రోడ్డు రవాణ సంస్థ కార్యాలయానికి సంబందించిన స్థలాలు ఆక్రమణకు గురి అవుతున్నాయి. నకిలీ దస్తావేజులు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకుని సామాన్యులను మోసాలు చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువగల స్థలాలను అప్పనంగా కొల్లగొట్టి ధర్జాగా చలామణి అవుతున్నారు. ఆక్రమణకు గురి అవుతున్నా సంబంధిత అధికారులు స్పందించక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మోసపోయిన బాధితులు అధికారులు, కోర్టుల చుట్టూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణ చేస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి ఇండ్ల నిర్మాణం చేశాక స్థలాలపై ఇబ్బందులు రావడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నకిలీ ధస్తావేజులతో విక్రయాలు:**
వరంగల్ ఆర్‌టివో కార్యాలయానికి ఆనుకుని ఉన్న కాళీ స్థలం కొందరు భూకబ్జాదారులు నకిలీ ధస్తావేజులతో రిజిస్ట్రేషన్లు చేసుకుని విక్రయాలు చేశారని భాధితులు చెబుతున్నారు. నిర్మాణ సమయంలో ఎన్నో ప్రయాసాలు అనుభవించాల్సి వస్తుందని విక్రయించిన వారిని సంప్రదిస్తే తమకు ఏం సంభందం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరి కొందరు ఏకంగా ఇండ్లు నిర్మాణాలు చేసి ఇంటి నంబరతో విక్రయించిన వాటిలోనూ కూడా లిటికేషన్స్ ఉన్నట్టు తెలవడంతో గుండెల్లో వణుకు పుడుతుందని అంటున్నారు. సర్వేనంబర్లు ఒక చోట విక్రయించిన స్థలాలు మరోక చోట ఉన్నట్టుగా ప్రచారం కావడంతో లక్షలు పెట్టి వెచ్చించి కొనుగోలు చేసిన తమ పరిస్థితి ఏంటో పాలు పోవడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు పెట్టి కోనుగోలు చేసిన ఇండ్లల్లో ప్రశాంతంగా నిద్ర పోలేక పోతున్నామని నిత్యం ఏం అవుతుందోనని భయ బ్రాంతులకు గురి కావాల్సి వస్తుందని చెబుతున్నారు.

**ఆర్‌టివో స్థలం కబ్జా:**
ప్రభుత్వ స్థలంలో నిర్మించిన వరంగల్ రోడ్డు రవాణ సంస్థ కార్యాలయానికి సంభందించిన కాళీ స్థలం ఆక్రమణకు గురి అవుతుంటే సంభందిత అధికారులు ఏం చేస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్‌టివో కార్యాలయం చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి కాంపౌండ్ నిర్మించినా కబ్జాదారులు కబ్జాలు చేయకుండా ఆగడం లేదని వారికి అన్ని వర్గాల అధికారుల అండదండలు ఉన్నాయని అరోపనలు వినిపిస్తున్నాయి. ఏకంగా కాంపౌండ్‌ను ఆక్రమించినా సంభందిత అధికారులు చలించక పోవడంతో ప్రభుత్వ కార్యాలయంపై అధికారులకు ఎంత చిత్త శుద్దీ ఉందో అర్థం అవుతుందని హెద్దేవ చేస్తున్నారు. నాకేం సంభందం అనుకుంటున్నారా నాది నాకు వస్తే చాలు అనుకుంటున్నారో అర్దం కావడం లేదని స్థలం కాళీగా ఉన్నప్పుడే కాపాడని అదికారులు ఇండ్లు నిర్మాణం చేసి అమ్ముకున్నాక రక్షిస్తారా అని స్థానికంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
వెంటనే సంభందిత అధికారులు చోరవ తీసుకుని ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే చేయించి కభ్జాకు గురి అయిన స్థలంతో సహా రికవరి చేయించి పక్కాగా హద్దులు నిర్మించి భావి తరాలకోసం భ్రుత్వ స్థలాలను రక్షించాలని కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి మద్దతు తెలిపిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**తాడ్వాయి ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల సమ్మె 5వ రోజుకు చేరుకుంది. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జిపి కార్మికులు చేస్తున్న సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మద్దతు తెలిపారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. జిపి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 51ని వెంటనే ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని సూచించారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు సహకార సంఘం చైర్మన్ పులి సంపత్‌గౌడ్, సర్పంచ్‌లు ఇర్ప సునీల్‌దొర, రేగా కళ్యాణి,



మంకిడి నరసింహాస్వామి, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధిరెడ్డి, జగదీష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏఎస్పీ





**వాజేడు ప్రభాతవార్త:**
వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్‌ని ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సోమవారం వార్షిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పేరూరు పోలీస్ స్టేషన్ సెక్యురిటీ, రికార్డ్స్, క్రైమ్ రికార్డ్స్‌ని క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బంది కిట్ ఆర్టికల్స్ చెక్ చేసి, సిబ్బంది పనితీరుని వారి యొక్క వర్టికల్ రోల్ గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని పరిశుభ్రతను పరిశీలించి, రాబోయే ఎలక్షన్స్ నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ ఇన్‌స్పెక్షన్‌లో పేరూర్ ఎస్ఐ హరీష్, సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.రావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ అవర్నెస్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
సోమవారం రొయ్యూరు సబ్ సెంటర్ అయిన ఏటూరునాగారంలోఓని రజక వాడలో గల సబ్ సెంటర్‌లో డ్యూటీ డాక్టర్ ఎస్.చాముండేశ్వరి ఆధ్వర్యంలో మధ్యాహ్నం సైడ్ కాల్వల్లో దోమల వ్యాప్తి నివారణకు పైరెత్రయం ద్రావణాన్ని స్ప్రే చేసారు. డాక్టర్ చాముండేశ్వరి మాట్లాడుతూ.. వానాకాలంలో సీజనల్ వ్యాధులు పట్ల సందేహం వస్తే, ముందు జాగ్రత్తగా ఎప్పటికప్పుడు సబ్ సెంటర్‌లో పరీక్షలు చేసుకోవాలని సూచించారు. జలుబు జ్వరం, విరోచనాలు వస్తే తగిన మోతాదులో సెంటర్లలో మందులు తీసుకొని వాడాలని ప్రజలను కోరారు. దోమకాటు వల్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ, ఆశా వర్కర్లు మాధవి, శారత, స్వరూప పాల్గొన్నారు.

# విద్యార్థులను బాల శాస్త్ర వేత్తలుగా తయారు చేయండి

**భద్రాచలం, ప్రభాతవార్త :**
విద్యార్ధులను కేవలం తరగతి గది భోధనకే పరిమితం చేయరాదని, వారు భావి శాస్త్రవేత్తలుగా తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎస్.చలపతిరాజు అన్నారు. సోమవారం భద్రాచలం సెయింట్ ఫాల్ లూదరన్ హై స్కూల్ డివిజన్ స్థాయి సైన్స్, గణితం ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్, ఇంటింటా ఇన్నోవేషన్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యశాఖాధికారి సమ్మయ్య మాట్లాడుతూ .. ప్రతి పాఠశాల నుండి 2 -5 ప్రాజెక్టులు ఇన్‌స్పైర్‌లో అఫ్‌లోడ్ చేయాలని, జిల్లా స్థాయిలో ఎంపికైన ఒక్కొక్క విద్యార్థికి రూ.10వేలు మంజూరు చేస్తారని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఐఐటీలో రెండు శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉందని, నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైన సెయింట్‌ఫాల్స్ హై స్కూల్ విద్యార్థి కిషన్ ఆదర్శ్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

# పంట పొలాల్లో పల్టీ కొట్టిన కారు

-రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

నల్లబెల్లి, జూలై 10, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు రహదారి మూల మలుపు సమీపంలో పంట పొలాల్లో కారు పల్టీ కొట్టడంతో నలుగురికి గాయాలైన సంఘటన నల్లబెల్లి మండల కేంద్రం సమీపంలోని మద్దెల వాగు బ్రిడ్జివద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని రుద్రగూడెం తండాకు చెందిన భూక్య శ్రీను, గుగులోతు రాజు, బోడ నరేష్, భూక్య అజీత్‌లు వారి గ్రామం నుండి మండల కేంద్రానికి వ్యక్తిగత పనులపై తమ కారులో వస్తుండగా నల్లబెల్లి మండల కేంద్రం సమీపంలోని మద్దెల వాగు బ్రిడ్జికి ఆనుకొని ఉన్న మూల మలుపు వద్ద కారు దూసుకువెళ్లి పంట పొలాల్లో పల్టీ కొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ దూలం మంజుల హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించడంతో పాటు 108 వాహనానికి సమాచారం అందించారు. స్థానికులు, పోలీసుల సహాయంతో క్షతగాత్రులను ఆ వాహనం ద్వారా నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. గాయాలైన నలుగురి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

**తహసీల్దార్‌ను అభినందించిన మండల ప్రజలు..**



రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనను తెలుసుకున్న తహసీల్దార్ దూలం మంజుల ప్రమాదం జరిగిన ప్రదేశానికి హుటాహుటిన వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి క్షతగాత్రులను పోలీసులు స్థానికుల ద్వారా తరలించడంతో తహసీల్దార్ మంజులను మండల ప్రజలు అభినందించారు.

# నేరాలు-దారుణాలు



## గుండెపోటుతో వేతన కార్యదర్శి రాజయ్య మృతి

దుగ్గొండి, జూలై 10, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ములుక రాజయ్య గుండెపోటుతో వేతన కార్యదర్శి సోమవారం మృతిచెందారు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన ములుక రాజయ్య(55) అనే వ్యక్తి మృతిచెందాడు. చాతిలో నొప్పి రావడంతో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఉన్నతమైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతునికి భార్య ఓ కుమారుడు, కూతురు ఉన్నారన్నారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వేతన కార్యదర్శి ములుక రాజయ్య మృతిచెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నర్సంపేట. జూలై 10, ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై,వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు,అసభ్యకర పోస్టులు పెట్టిన అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి అన్నారు. సోమవారం నర్సంపేట పోలీస్ స్టేషన్లో సిఐ పులి రమేష్ మరియు ఎస్ఐ బొజ్జ రవీందర్‌కు ఫిర్యాదు చేసిన జనసేన నేతలు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై వైఎస్సార్ సీపీ నాయకులు,వారి అనుబంధ కార్యకర్తల అసభ్యకర పోస్టులు జనసేన కార్యకర్తల మరియు అభిమానుల మనోభావాలను దెబ్బతీస్తూ కోపొద్రిక్తులకు గురి చేస్తున్నాయి.మా అధినేతపై వ్యక్తిగత విమర్శల దాడి ఇలాగే కొనసాగితే రెండు తెలుగు రాష్ట్రాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగి ఘర్షణ వాతావరణం నెలకొనే పరిస్థితి ఉన్నందున సైబర్ క్రైమ్,పోలీసు అధికారులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న మా అధినేత పవన్ కళ్యాణ్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమాధానం చెప్పలేక తమ తప్పులను కప్పిపుచ్చుకుంటూ,వ్యక్తిగత విమర్శల దాడి చేస్తూ,చేయిస్తూ దిగజారుడు,నీచ సంస్కృతి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.వైఎస్సార్ సీపీ నాయకులు తమ వైఖరి మార్చుకోకపోతే తెలంగాణ జనసైనికులు,వీర మహిళల కోపావేశాలను రుచి చూడాల్సి ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు వంగ మధు, ఒర్సు రాజేందర్, షేక్ హుస్సేన్ పాషా, ఎలబోయిన దేవిడ్, బొబ్బ పృధ్వీరాజ్, మాదారపు కృష్ణ, అందె రంజిత్, బొగ్గుల రవీందర్, కట్ల రమేష్, దేశిని సందీప్, మైల సునీల్ పాల్గొన్నారు.

## మేరు సంఘం మండల కమిటీ ఎన్నిక

నెక్కొండ, జూలై 10, ప్రభాతవార్త



మండల మేరు సంఘాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ తాళ్ల నంవత్ కుమార్ సూచనల మేరకు సోమవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కీర్తి వెంకటేశ్వర్లు, మేరు ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ గణేష్, కోశాధికారి గూడూరు సాంబమూర్తి, ఉపాధ్యక్షులుగా సంగ లక్ష్మణ్, తాళ్ల సంతోష్, పెండ్యాల పెరుమాండ్ల స్వామి, పెండ్యాల సత్యం, సంగ వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా కీర్తి సురేష్, గట్ల రమేష్, గట్ల వెంకటేశ్వర్లు, సోమ విజయ్, కుమార్, పెండ్యాల కుమారస్వామి, నిర్వాహక కార్యదర్శులుగా పెండ్యాల సదానందం, పెండ్యాల నర్సింహస్వామి, సంగ సారయ్య, కీర్తి నాగరాజు, కీర్తి యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు పొడిశెట్టి సత్యం, పెండ్యాల శ్రీనివాస్, పెండ్యాల అరుణ, రామగిరి సతీష్, కీర్తి రవిచంద్ర, గట్ల రాము, గట్ల వరుణన, సంగ రాజేష్, సోమ నర్సింహస్వామి, గట్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



దుగ్గొండి, జూలై 10, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం నాటికి నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గత ఐదు రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. చాలిచాలని వేతనాలతో గ్రామ పంచాయతీలో వెట్టి చాకిరి చేస్తున్నా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలన్నారు. ఈ సంఘీభావంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, చెన్నారి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, రామారావు, సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, రత్నాకర్‌రెడ్డి, కొలిపాక బుచ్చయ్య, కొమ్ము లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. సమ్మెలో గాదె రాజాలు, ముస్కు రాజు, బిక్షపతి, పుట్టపాక రాజేందర్, గంగాడి అశోక్‌రెడ్డి, కృష్ణమూర్తి, రవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుల్లో పోటీపడాలి

చెన్నారావుపేట, జూలై 10, ప్రభాతవార్త



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు చదువుల్లో పోటీ పడాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మాలోతు సారయ్య అన్నారు. స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకులాన్ని సోమవారం సందర్శించారు. గురుకులంలో ఎలాంటి వసతులు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులపై ఆసక్తి పెంచేందుకు పఠనోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే నేటి నుండి ఈ నెల 15 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఒక పిరియడ్ గ్రంథాలయానికి కేటాయించాలన్నారు. వీటి ద్వారా విద్యార్థుల్లో మరింత పరిజ్ఞానం లభిస్తుందన్నారు. అలాగే మెను ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందివ్వాలన్నారు. చదువులతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం, ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయులు సరస్వతి, తేజస్విని, సంధ్య, శాహిని, స్వప్న, సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి




ప్రభాతవార్త- హన్మకొండ:

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐసిడిఎస్‌కు బడ్జెట్ బలోపేతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం నిరసన పాదయాత్ర చేపట్టడం జరిగింది. 10 కిలో మీటర్ల పాదయాత్రలో భాగంగా హసన్‌పర్తి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు అంగన్వాడీ ఉద్యోగుల నల్ల చీరలు నల్ల జాకెట్ల యూనియన్ ఫ్లారంతో పాదయాత్ర చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిందాబాద్ జీతాలు పెంచాలని ఐసిడీఎస్‌ను బలోపేతం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట గంట పాటు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగ్వాడీ యూనియన్ జిల్లా గౌరవధ్యక్షులు రాగుల రమేష్, మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ యూనియన్ సిఐటియు అధ్యక్షులు ఎన్ శోభారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రమాదేవి, ప్రధాన కార్యదర్శి పూజారి రమాదేవి, వైస్ ప్రెసిడెంట్ పి.శోభారాణి, యూ.రాజేశ్వరి, సహాయ కార్యదర్శి బుర్ర శశిరేఖ, సురాశి నిర్మల కే.జమున ఎర్రోళ్ల సరోజన స్వరూప, కోశాధికారి కే.కరుణ, నాయకులు, బి. విజయ, స్వరూపారాణి, శ్రీలత, లక్ష్మి, అన్నపూర్ణ, కౌసల్యలతో పాటు వందలాది మంది అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచరాయి భూముల పట్టాలను ఎస్సీలకు ప్రభుత్వం అందించాలి

నల్లబెల్లి, జూలై 10, ప్రభాతవార్త

అటవీ హక్కుల చట్టం అనుగుణంగా పోడు భూముల పట్టాలు గిరిజనులకు అందించిన ప్రభుత్వం అదేతరహాలో గ్రామాలలో ఉన్న పంచరాయి ప్రభుత్వ భూములకు ఎస్సీ వర్గీయులకు అనుమతించేవిధంగా ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సివిల్ సప్లయ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు అడ్డ రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు, ఇంకా దుర్భరమైన జీవితం కొనసాగిస్తున్నారని అలాంటి వెనుకబడిన కులలకు సంబంధించిన నిరుపేదలకు అటవీ ప్రాంతంలో గిరిజనులకు ప్రభుత్వం అందించిన హకుపత్రాల తరహాలో గ్రామాలలోని నిరుపేదలైన ఎస్సీలకు సైతం అదే తరహాలో పంచరాయి ప్రభుత్వ భూములపై హక్కు కల్పించి వారికి ఆర్థిక చేయూతనందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. పోడు భూములు, పంచరాయి భూములు, ఎస్సీ, ఎస్టీల భూములే అని నాడు అత్యున్నత న్యాయస్థానం సుప్రిం కోర్టు తేల్చి చెప్పిన విషయం విధితమే అన్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పంచరాయి ప్రభుత్వ భూములపై దృష్టి పెట్టి నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలకు అనుభవించే హక్కు పత్రాన్ని అందించి వారికి చేయూతనివ్వాలని అడ్డరాజు కోరారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-జిల్లా జేపీసీ ప్రధాన కార్యదర్శి చిట్యాల శశికుమార్

-5వ రోజుకు చేరుకున్న నిరవధిక సమ్మె



**కాటారం, జూలై 10, ప్రభాతవార్త**

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధి చాటుకోవాలని జిల్లా జేపీసీ ప్రధాన కార్యదర్శి చిట్లాయ శశికుమార్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారంకు 5వ రోజుకు చేరుకుంది. చాలీ చాలనీ వేతనాలతో అనేక ఏండ్లుగా పంచాయతీ కార్మికులు సతమతమవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51ని తీసుకొచ్చి మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, వివిధ రకాల కేటరీలను రద్దు చేసి కలం పట్టిన కారోబర్, బిల్ కలెక్టర్‌ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని ఆరోపించారు. సిబ్బందితో నైపుణ్యం లేని పనులు చేయించడంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కల్పోతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేసి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలన్నారు. కారోబర్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని తదితర సమస్యలతో కూడిన వాటిపై డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సలహదారులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్, ఇనుగాల కొండయ్య, పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు పప్పుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు బోడ రాజయ్య, ప్రధాన కార్యదర్శి బోర్లకుంట రవి, కోశాధికారి ఆత్మూరి రవితో పాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు పండ్ల పంపిణీ చేసిన సీనియర్ జర్నలిస్ట్



**కాటారం, జూలై 10, ప్రభాతవార్త**

సీనీయర్ పాత్రికేయుడు వేముల శ్రీశైలం గౌడ్ జ్ఞాపకార్థం తన సోదరుడు, సీనీయర్ పాత్రికేయులు వేముల రాజు గ్రామ పంచాయతీ కార్మికులకు అరటి పండ్లు, వాటర్ బాటిల్‌లను పంపిణీ చేశారు. గత ఐదు రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండగా వారిని గుర్తించి సేవ చేయడం పట్ల పాత్రికేయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు వేముల రాజును అభినందించారు. ఈసందర్భంగా వేముల రాజుకు పంచాయతీ కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో దోమల శ్రీనివాస్, మెండల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి..

-ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్

**కాటారం, జూలై 10, ప్రభాతవార్త**

రేపు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ సోమవారం తెలిపారు. రాష్ట్రంలో కేసిఆర్ పాలన, ప్రభుత్వ విద్యా సంస్థల పరిస్థితి చాలా అద్వాన్నంగా ఉందని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పాఠ్య పుస్తకాలు రాక చాల ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావేంజర్ పోస్టులను భర్తీ చేయాలని అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గజ్జెల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

-మండల అధ్యక్షునిగా మంథన చిరంజీవి

**కాటారం, జూలై 10, ప్రభాతవార్త**



ఎమ్మార్పీఎస్ మండల కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా మంథన చిరంజీవి, గౌర అధ్యక్షునిగా చిట్యాల చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కూటపర్తి శ్రీనివాస్, మంథని సతీష్, ప్రధాన కార్యదర్శిగా మంతెన శ్రీనివాస్, కార్యదర్శి కుర్రాళ్ల సాయి కుమార్, కోశాధికారిగా బొల్లి సతీష్, ప్రచార కార్యదర్శిగా మంథని రమేష్, సంయుక్త కార్యదర్శిగా వడ్లకొండ సామ్యూల్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా గద్దల మహేష్‌లు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల ఇంచార్జ్‌లు అంబాల చంద్రమౌళి, మంతెన సామెల్‌లు హాజరై పాల్గొన్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షునిగా ఎన్నికైన చిరంజీవి మాట్లాడుతూ..మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమం చేయడానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, సీనీయర్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## ఎంఎస్‌పి మండల కన్వీనర్‌గా ఎస్‌కె వస్తాజ్



-కో కన్వీనర్‌గా కనకం సారయ్య

**కాటారం, జూలై 10, ప్రభాతవార్త**

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్‌పి కాటారం మండల కన్వీనర్‌గా ఎస్‌కె వస్తాజ్, కో-కన్వీనర్‌గా కనకం సారయ్యలను ఎన్నుకున్నారు. ఇట్టి ఎన్నికకు ముఖ్య అతిథులుగా జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల ఎంఎస్‌పి కన్వీనర్‌లు అంబాల చంద్రమౌళి, మంతెన సామిల్‌లు హాజరై ఎన్నికైన వారిని ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాటారం, మల్హార్‌రావు, మహదేవపూర్, పలిమెల, మహముత్తారం మండలాల ఎంఎస్‌పి ఇంచార్జ్‌లు చంద్రగిరి అశోక్, కేసారపు నరేష్, తూడిచర్ల దుర్గయ్య, జిల్లెల్ల నాగరాజు, మారపాక లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




## అధికార పార్టీకి పోలీస్ అధికారుల వత్తాసు

-కాంగ్రెస్ నాయకుల ఆరోపణ



**చిట్యాల, జూలై 10, ప్రభాతవార్త**

అధికార పార్టీ బిఆర్ఎస్‌కు పోలీసు అధికారులు వత్తాసు పలుకుతూ ఏజెంట్లుగా మారారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా నాయకుడు, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణలు ఆరోపించారు. సోమవారం స్థానిక ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. మండలంలో పోలీసు ఉన్నత అధికారులు పార్టీల మధ్య ఘర్షణలు సృష్టించి కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి అధికార పార్టీలో చేరాలని వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాల, బియ్యం దందాలను ప్రోత్సహిస్తూ సోమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. నిత్యం ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న తమ నేత గండ్ర సత్యనారాయణ రావు 30వేల మెజార్టీతో రానున్న ఎన్నికల్లో గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో పని చేయాలనుకునే అధికారులు ఉద్యోగాలకు రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో నిలబడాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ గెలుపును రానున్న ఎన్నికల్లో ఎవరు అడ్డుకోబోరని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపిటీసీ దెబ్బె అనిల్, పిఏసిఎస్ మాజీ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, నాయకులు గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి, నాగరాజు, రాజమౌళి, మాదారపు రాజు, నాయిని స్వామి, యాదండ్ల రాజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లే జీవనాధారం

-సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్

-కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్

**కాటారం, జూలై 10, ప్రభాతవార్త**



కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని కాటారం పోచమ్మ దేవాలయం వద్ద సోమవారం సిఆర్‌పిఎఫ్, గ్రామ పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా హరితహరం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటినట్లు సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్, కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్క వ్యక్తి తమవంతు బాధ్తయగా ఒక మొక్కను నాటి వాటి సంరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు కిరాణ మేము సైతం

-రూ.30వేల నగదును అందజేసిన కిరాణ వర్తక సంఘం

**కాటారం, జూలై 10, ప్రభాతవార్త**



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గారెపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కిరాణ వర్తక సంఘం-కాటారం వారి ఆధ్వర్యంలో సోమవారం కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్, ఎస్ఐ-2 తమాషా రెడ్డిలకు రూ.30వేల నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, రత్న రవి, బోగే సురేష్, ఉప్పల గోవర్ధన్, బీరెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# మాయమాటలు చెప్పి.. ప్రజలను విస్మరించి : నాయిని

ప్రభాతవార్త- హన్మకొండ:

మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేసిఆర్‌ను గద్దెదించే సమయం ఆసన్నమైందని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం జిల్లా అనుబంధ సంఘాల ఆధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ డివిజన్ ముఖ్య నాయకులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా టీం సభ్యులతో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ పేద, బడుగు, బలహీణ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ. నిత్యవసర వస్తువుల ధరలు వివరీతంగా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య మనవుల నడ్డి విరుస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చౌక ధరల దుకాణంలో 11 రకాల సరుకులు ఇచ్చినం నేడు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమే ఇస్తున్నారు. దారిద్య్ర రేఖకు దిగువగా ఉన్న పేద ప్రజలకు ఉచితంగా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం. విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ప్రవేశపెట్టి ఉన్నత చదువులు చదువుకోవటానికి అవకాశం కల్పించిది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆఉదకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం. తొమ్మిది



సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. సంవత్సరానికి 100 చొప్పున 57 ఏళ్ల దాటిన వారికి కొత్త పెన్షన్లు ఇస్తానని చెప్పినారు ఇప్పటి వరకు ఏ ఒక్కరికి కొత్త పెన్షన్లు ఇవ్వలేదన్నారు. అర్హత ఉన్న వారికి కూడా వృద్ధాప్య పెన్షన్లు వికలాంగులకు పెన్షన్‌లు రావడం లేదున్నారు. ఉద్యమ పార్టీ నుండి వచ్చాడని ప్రజలు పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రులు, సీఎంను అభివృద్ధి నిధుల గురించి అడిగే దైర్యం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వం, చేతల ప్రభుత్వం కాదు. ప్రజా సంక్షేమం మరిచిన ప్రభుత్వం. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసింది. ఇప్పుడు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఏం చేస్తున్నారో ప్రజలకు చేరవేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేసిఆర్‌ను గద్దె దించే సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీసుకోవాలంటే ఈసారి మనం కాంగ్రెస్ పార్టీని అధి కారంలోకి తీసుకురావాల న్నారు. ఎన్నికలకు ఇంకా నాలుగు ఐదు మాసాల సమయం ఉన్నందున కార్యకర్తలందరు ఇప్పటి నుండే ఎన్నికలకు కావాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీలు, త్వరితగతిన పూర్తి చేసి ఎన్నికలకు సన్నదంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ భలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఓబిసి డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, దొంతి సుదర్శన్‌రెడ్డి, పులి రాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, పులి రాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన ద్వితీయ శ్రేణి నాయకుల్లో అంతర్మథనం!

**- కొనసాగుతున్న పార్టీపై అసంతృప్తి!**

**- మీదనే మెరుగులు- లోన ఉరుములు**

పరకాల- ప్రభాతవార్త:

పరకాల సెగ్మెంట్‌లో తమ నేత వెంట ఆయా పార్టీలో చేరిన ద్వితీయ శ్రేణి నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. పార్టీ మారి పొరపాటు చేశామనే భావన వారిలో నెలకొంది. ఏదో ఆశించి తమ నేత వెంట పార్టీ మారడం వల్ల ఆ పార్టీలో తమకేదైనా పదవి దక్కుతుందనే ఆశతో పార్టీలు మారిన ఆ నాయకులు నిరాశను వెళ్లగక్కుతున్నారు. ఆయా పార్టీల కార్యక్రమాలలో నవ్వుతూ పాల్గొనడం ఒక రాజకీయ నటనే నామినేటెడ్, పదవుల నియామకంలో తమకు ప్రాధాన్యత ఇవ్వలేదనే అసంతృప్తిలోనూ మెజార్టీ కోసం పార్టీ కార్యకలాపాల్లో భాగస్వాములు అవుతున్నారనేది ఆ పార్టీలోని వారందరు ఎరిగిన సత్యం మరికొందరిని పార్టీ పదవుల నుంచి అకారణంగా క్రమశిక్షణ పేరుతో తొలగించడం కూడా అసంతృప్తి ఆజ్యం పోసినట్లయిందని ఆ పార్టీ వర్గీయులే చర్చించుకుంటున్నారు. ఆ పార్టీ అధినేత ఏక పక్ష నిర్ణాయాలను ద్వితీయ శ్రేణి నాయకులు జీర్ణిఇంచుకోలేక పోతున్నారు. సీనియారిటీ ఉన్నప్పటికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆ నాయకులు తమలో తామే కుమిలిపోతున్నారు. ఆ పార్టీకి చెందిన ఒక మహిళా గ్యాంక్ నాయకురాళ్లు కూడా పార్టీకి అంటిఅంటనట్లు వ్యవహరిస్తున్నారు. అలాగే పార్టీలోనూ పరకాలలో రెండు గ్రూపులుగా కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఒక వర్గం చేపట్టే కార్యక్రమాలలో మరో వర్గం పాల్గొనకపోవడం గమనార్హం. అయితే ఇక్కడ ప్రధానంగా నాయకత్వ లోపమేనని పలువురు ఆ పార్టీకి దూరంగా ఉంటున్నారు. సీనియర్ నాయకులకు ఇక్కడ గుర్తింపు లేదని మనస్థాపానికి గురి అవుతున్నారు. కాగా ఆ పార్టీకి సరైన నాయకత్వం ఉన్నట్లయితే కార్యకర్తలు సైనికుల్లా మారి పార్టీ ఉనికి ప్రతిష్టాపించి అధికారం కట్టబెట్టే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేగాకుండా మరో పార్టీలో నియంతృత్వ ధోరణితో ద్వితీయ శ్రేణి నాయకులు ముందుండే పరిస్థితి లేకుండా పోతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఆ పార్టీ ముసలం అంతర్గతంగా రగులుకుంటోందని తెలియవస్తోంది. ఎన్నికల నాటికి ఏ పార్టీ పరిస్థితి ఎలా పరినమించనుందో వేచి చూడాల్సి ఒదేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అల్లాటప్పా ఎమ్మెల్యే ప్రధానిని విమర్శించడమా?

**పరకాల బిజెపి నేతలు**

పరకాల, జులై 10, ప్రభాతవార్త

దేశ ప్రధానిని అల్లాటప్పా అయిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి విమర్శించడం అవివేకమని పరకాల బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆ పార్టీ అద్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ్‌చందర్ రెడ్డి, డా.సిరంగి సంతోష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులేమిటో కరపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రగిరి గుట్టల ప్రాంతం విలువల భూములను లక్షల్లో తీసుకొని




రైతులను మోసం చేసిన చరిత్ర నీదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం గ్రీక్ ఫీల్డ్ హైవే కోసం రైతుల భూములను అడగడంతో విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టెక్స్‌టైల్ పార్కును కేంద్ర ప్రభుత్వంతో ఏర్పాటు చేయగా రైతుల వద్ద బందువుల పేరున భుములు నిజం కాదా అని ఆగ్రహం వ్యక్తపరిచారు. దేశం అభివృద్ధి చెందాలంటే జాతీయ రహదారులు అవసరం ఎంతయినా ఉందన్నారు. దాని వల్ల ప్రతి ఒక్కరికి జీవనోపాధి లభిస్తుందని అన్నారు. విశ్వనేత ప్రధాని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గురుప్రసాద్, సత్యనారాయణరావు, ఆర్‌పి.జయంత్‌లాల్, రామన్న రాజిరెడ్డి, సదానందం, కే.భద్రయ్య, గాజుల నిరంజన్, సంఘు పురుషోత్తం, మేకల రాజవీరు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**- కలెక్టర్‌కు డీహెచ్.పిఎస్ నాయకుల వినతి**



ప్రభాతవార్త- హన్మకొండ:

రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిహెచ్‌పిఎస్ నాయకులు కోరారు. దళిత హక్కుల పోరాట సమితి(డిహెపిఎస్) రాష్ట్ర సమితి పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు నిమ్మల మనోహర్, ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా, నిర్మాణ బాధ్యులు మద్దెల ఎల్లేష్, సహాయకార్యదర్శి శనిగరపు రాజకుమార్, ఉపాధ్యక్షులు రాసమల్ల కుమార్, మాలోతు శంకర్‌నాయక్, మునిగాల బిక్షపతి, వేల్పుల ఉపేందర్ తదితరులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని, దళిత బందు పథకానికి ఎవరికి దరఖాస్తు చేసుకోవాలో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం లేదన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన అధికార పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేల జోక్యం లేకుండా పాదర్శకంగా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ అప్పికేషన్స్ ను స్వీకరించాలన్నారు. దళితబందు పథకానికి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదును స్వీకరించాలని, గృహలోక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వర్తింప చేయాలని ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పదిలక్షలు, కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా, దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దెల ఎల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మునిగాల బిక్షపతి, గిరిజన సమైక్య జిల్లా సమితి సభ్యులు మునిగాల బిక్షపతి, గిరిజన సమైక్య జిల్లా నాయకులు శంకర్‌నాయక్, ఉపేందర్ పాల్గొన్నారు.

## పేదరికం.. ఆపై అవిటితనం!

**- ఆర్థిక సహాయం కోసం**

**బిఆర్ఎస్ కార్యకర్త వినతి**

పరకాల, జులై 10, ప్రభాతవార్త



అసలే పేదరికం... దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదం. కాలును లేకుండా చేసింది. 2022 నవంబర్ 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడమ కాలు కోల్పోయారు. పరకాల పురపాలక సంఘం పరిధిలోని రాజీపేటకు చెందిన బుడిగ జంగాల కాలనీకి చెందిన వస్తం రమేష్ ప్రమాదానికి ముందు క్రియాశీలక బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ ఆవిర్భావం నుంచి చురుకైన కార్యకర్తగా గుర్తింపు ఉంది. కాగా విరిగిన కాలుకు చికిత్స కోసం సర్జరీల పేర రూ.20లక్షల ఖర్చు చేసుకున్నాడు. ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో ఆ కాలును పూర్తిగా తొలగించారు. జైపూర్ కృతిమ కాలు పెట్టుకున్నా నడవలేని పరిస్థితిలో ఆ నిరుపేద కార్యకర్త ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేని తనకు ఇద్దరు ఆడపిల్లలు సంతానం అని తెలిపారు. ప్రస్తుతం కుటుంబ పోషణ జరగడమే గగనమైపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తునాడు. పార్టీలో తను చేసిన సేవలను గుర్తించి బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులైన కల్వకుంట్ల తారకరామారావు స్పందించి ప్రభుత్వం నుంచి జీవనోపాధి కల్పించి ఆదుకోవాలని వస్తం రమేష్ వేడుకుంటున్నారు. సెల్ నెంబర్ 8247385428 అని తెలిపి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు.

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త**

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్‌లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, ఏఐఎస్‌బి ఎండి రోహిత్, ఏఐఎఫ్‌డీఎస్ మార్త నాగరాజులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు ఫీజులు దందా కొనసాగుతున్నా ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు, ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్టు బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లుగా ఉందని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదు, కొన్ని టైటిల్స్ పుస్తకాలు పంపలేదు, చదువులు చెప్పే



టీచర్లు లేరు, పారిశుద్ధ్య కార్మికులు లేరు, అనేక సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడ లేదు. త్రాగునీరు మధ్యాహ్నా భోజనం బిల్లుల పెండింగ్, మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయలు లేక ప్రభుత్వం విద్యారంగం గోల్లుమంటుంది. మన ఊరు- మనబస్తీ- మనబడి నిధులు గేత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు జరిగాయి. కానీ ఎక్కడ సరిగ్గా పాఠశాలలకు ఉపయోగపడిందిలేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నా భోజనం హామి ఉందని ద్రాక్షగా మారింది. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంకా అందివ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మెంబర్ కార్తిక్, ఎస్ఎఫ్ఐ నాయకులు, ముఖేష్, ప్రేమ, శ్రీనివాస్, కిరణ్, రాజకుమార్, హర్ష, తదితరులు పాల్గొన్నారు.

**పిడిఎస్‌యు ఆధ్వర్యంలో..**

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్‌లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం అజయ్ పిడిఎస్‌యు దిడ్డి గణేష్ ఎస్ఎఫ్ఐ, సందీప్ యుఎస్ఎఫ్ఐ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఆనయకులు అభర్ల విక్రమ్ ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్, నరేష్, మహేష్, శ్యామ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

**నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త**



మహాత్మజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల మరియు సాంఘిక సంక్షేమ గురకుల పాఠశాల లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డుకు ఇటీవల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రారంభించి నెల రోజులు అవుతున్న తరుణంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు మరియు మంచినీటి సౌకర్యం తరగతి గదులు లేకపోవడంతో పాటు విద్యార్థులకు కూర్చునేందుకు బెంచిల్ లేకపోవడం నేల మీద కూర్చొని విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొంది. సమస్యలపై సంబంధిత జిల్లా అధికారికి ఫోన్ ద్వారా సమాచారం తెలియపరిచేందుకు విద్యార్థి తమ తల్లిదండ్రులు ఫోన్ చేయగా సంబంధిత ఆర్‌సీవో మనోహర్ రెడ్డి ఫోన్ ఎత్తడు విద్యార్థులకు చదువు చెప్పేందుకు బ్లాక్ బోర్డులు సైతం లేని పరిస్థితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు భోజనం పెట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ మెనూ ఇంప్లిమెంటేషన్ లేదని పలుమార్లు చెప్పినా కూడా సంబంధిత జిల్లా అధికారి పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. ఇట్టి గురుకుల సమస్యలపై తమరు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు నాయ్యం చేయాలని అన్నారు.

## జీవో నెం 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి




**నెక్కొండ, జులై 10, ప్రభాతవార్త**

జీవో నెం 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూన్ 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి సమ్మెలో భాగంగా సోమవారం నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించే సమ్మెకు ముఖ్య అతిథిగా కందిక చెన్నాకేశవులు విచ్చేసి వారికి సంపూర్ణ మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 51 రద్దు చేస్తూ జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అందించాలని ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఉన్న మొక్కవోని ధైర్యంతో తన ప్రాణాలను అడ్డుపెట్టి చిన్న ఊరు నుండి దేశం వరకు సుందరికరణ వైపు అడుగులు వేయించే మొట్టమొదటి అపారమైన దేశ భక్తుడు గ్రామపంచాయతీ ఉద్యోగి అని చాలిచాలని జీతాలతో మలమూత్రాలను సైతం తీసి వేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులతో ఎట్టి చేస్తున్నరని తప్ప వారి కనీస అవసరాలను తీర్చే ప్రభుత్వమే లేదని ఇకనైనా ప్రభుత్వాలు మేలుకొని ఈఎస్ఐ పిఎఫ లాంటి సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉన్నతమైన విద్య వారికి పదోన్నతులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు మైదం యాకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ముడుసు నరసింహస్వామి, సింగం వెంకటలక్ష్మి, సాయన్న, అఫ్జల్, చంద్రమ్మ, బుచ్చమ్మ, రాజమ్మ, రవళి, పాష, గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు భూక్య నరేష్, ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, చిలకలపల్లి వీరస్వామి, పాషా, శ్రీను, రవి, వెంకటేశ్వర్లు, హైమా, స్వరూప, సూరమ్మ, నాగమ్మ, రామనర్సమ్మ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ముగింపు పలకాలి

**బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు**

**చెన్నారావుపేట, జులై 10, ప్రభాతవార్త**

ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ముగింపు పలకాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని జోజిపేటనారాయణతండా గ్రామంలో సుమారు 30 కుటుంబాలు బిఆర్ఎస్ నుంచి దొంతి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హంగు ఆర్భాటాలకు పరిమితం అయిందన్నారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అమలు కాలేదని రెండు పడక గదుల ఇండ్ల ఊసే లేదన్నారు. అలాగే రైతులకు రుణమాఫీ అడ్రస్ లేకుండా పోయిందన్నారు. ఇళ్ల మంజూరి, దళిత బందు, కులవృత్తుల వారికి బీసీబందు, వంటి ఎన్నో హామీలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ముఖ్యమంత్రి ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలన ద్వారా ప్రజలకు నిజమైన సుపరిపాలన చేకూరుతుందన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గ్రామానికి చెందిన నాగోజు ఆరోగ్యం, దాసరి దిలీప్, వార్డు సభ్యులు లావుద్య చిందు, చిన్న దాసయ్య,



శోభారాణి, కార్యకర్తలు బాలస్వామి, లావుద్య హరిలాల్, రాజు, చిన్నయ్య, మొగిళి బాలరాజు, బాదావత్ లచ్యా తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో ఆరె కులస్తులకు ప్రాతినిధ్యం కల్పించాలి

**నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త**

చట్ట సభల్లో ఆరె కులస్తులకు ప్రాతినిధ్యం కల్పించి అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు హింగ్గి శివాజీ అన్నారు. సోమవారం పట్టణంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలోని ఆరె కులస్తులు ఎన్నో ఏండ్ల నుంచి రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగానే మిగిలి పోతున్నారని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబాటు తనంలో కొట్టు మిట్లాడుతున్నారన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభల్లో తమ ప్రాతినిధ్యం అవసరం ఉందని అలాంటప్పుడే తమ సమస్యలకు పరిష్కారం దోరుకుతుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం



నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నాగుర్ల వెంకన్నకు ఈ సారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. 2001 నుంచి ముఖ్యమంత్రి కేసిఆర్‌తో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ సారి సీఎం కేసిఆర్, కేటిఆర్‌లు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని తప్పనిసరి వెంకన్నకు అవకాశం ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో ఆరె కులస్తుల ఓట్లు 20వేల పై చిలుకు ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరెకులస్తుల ఓట్లు 20 అసెంబ్లీ స్థానాలను ప్రభావితం చేస్తాయన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని భలోపేతం చేయడానికి ఊరురా జెండా గద్దెలు నిర్మించి తెలంగాణ నినాదాని పల్లె పల్లెకు తీసుకెళ్లిన నాగర్ల వెంకన్నకు పరకాల టికెట్ కేటాయిస్తే భారీ విజయాన్ని కట్టబెడుతామని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆరె కులస్తుల ఓట్లన్ని టిఆర్ఎస్ అభ్యర్థులకే వేయాలని తీర్మాణించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుండెకారి రంగారావు, రాష్ట్ర కార్యదర్శి మకిడె సాంబరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దామెరగిద్ద ప్రభాకర్, నర్సంపేట అధ్యక్షులు మలహాల్‌రావు, వరికెల సాంబశివరావు, దుగ్గొండి మండల అధ్యక్షులు లాండె రమేష్, జిల్లా ముఖ్య సలహాదారు కల్వల ఆనంద రావు, అంబరకొండ రాజు, మకిడె సదానందం, మెర్తాల రాజు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నల్లబెల్లి, జులై 10, ప్రభాతవార్త**

మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన మట్టెవాడ లింగయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందడంతో ఆ మృతుని కుటుంబానికి సోమవారం స్థానిక యువత వక్కల వెంకటేష్, అంబరగొండ రాజు, శ్రావణ్, సతీష్, నాగరాజులు కలిసి అంత్యక్రియల కోసం 8500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం నిరుపేద మృతుడి కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని వారు పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన యువతను గ్రామస్తులు అభినందించారు.



# గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### ఐటిడిఏ పీఓ అంకిత్

**ఏటూర్‌నాగారం, జూలై 10, ప్రభాతవార్త:**

గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఐటిడిఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో గిరినుల నుండి పలు వినతులను పీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఏటూర్‌నాగారం మండలంలోని స్పోర్ట్స్ స్కూల్ మరియు కళాశాల చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని మరియు కన్నాయిగూడెం మండలంలో గిరి వికాసం పథకం ద్వారా 19 బోర్లు వేశారని, వాటికి విద్యుత్ లైను మరియు కరెంటు మోటార్లు ఇప్పించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం బాబు వినతిపత్రం అందజేశారు. హెల్త్ సెంటర్‌కు సీసీ రోడ్డు, ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణాలకు నిధులుమంజూరు చేయాలంటూ తాడ్వాయి మండల , కాటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పులి నర్సయ్య గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఐటిడీఏ వైటీసీ నందు తాత్కాలిక నైట్ వాచ్‌మెన్ ఉద్యోగం ఇప్పించాలంటూ ఏటూర్‌నాగారం గ్రామానికి చెందని వావిలాల నర్సింహారావు దరఖాస్తు చేసుకున్నారు.



వాడగూడెం పరిధిలోకి ఇసుక క్వారీలకు పర్మిషన్లు వచ్చాయని ఆ గ్రామంలో పె సా గ్రామ సభ నిర్వహించాలని వాడగూడెం సొసైటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. పీహెచ్‌సి నందు ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టు ఇప్పించాలని వెంకటాపురం మండలానికి చెందిన సాయి లక్ష్మీ వినతిప్రతం అందజేశారు. అలాగే పలువురు గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని పీవోకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ వసంతరావు, డీడి పోచం, టిడబ్ల్యూ ఇఇ హేమలత, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మీ, ఎ స్‌ఓ రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రక్తదాన శిబిరం ఏర్పాటు



**వెంకటాపురం(నూగూరు), జూలై10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మరికాల పంచాయతీ పరిధిలోని రామకృష్ణపురంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్ద అద్వర్యంలో సోమవారంనాడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని రక్తదానం చేయడం ద్వారా ప్రమదకర పరిస్దితుల్లో ఉన్న వారికి సాయం అందించినవారు అవుతారు అన్నారు గ్రామీణప్రాంతం అయిన అందరు స్వచ్చందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరంను విజయవంతం చేశారు అన్నారు ఈకార్యక్రమంలో సర్పంచ్ అట్టం సత్యవతి, బాలసాని శ్రీను, గుండేటి అశోక్, బల్లె శ్రీను, చిడెం సాయి ప్రకాష్, బోల్లె రాజు, బట్టి విజయ్, సర్వేశ్వరావు, వంశీ తదితరులు పాల్గోన్నారు.

## అర్హులకు హక్కుపత్రాలు అందించాలి

**వెంకటాపురం (నూగూరు), జూలై10, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పోడు సాగు చేసుకుంటున్న అర్హులకు హక్కుపత్రాలు అందించాలని డిమాండ్ చేస్తు ఆదివాసీ నవ నిర్మాణసేన అద్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం తాహాశీల్దార్ కార్యలయంలో, అటవీశాఖ కార్యలయంలో వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కోర్సా నర్సింహామూర్తి ఏఎన్ఎస్ అద్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సాగులో ఉన్న ప్రతిఒక్కరికి సాగుపత్రాలు అందిస్తాం అని హామీ ఇచ్చిన కేసిఆర్ విస్మరించారని కోందరికే హక్కుపత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు అని వేలల్లో ధరఖాస్తులు వస్తే పదుల సంఖ్యలో పట్టాలు ఇచ్చి ప్రచారం మాత్రం చేసుకుంటున్నారు అని పోడుపట్టాల విషయంలో ములుగుజిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని పోడుభూముల విషయంలో పెసా చట్టాన్ని తుంగలోతోక్కారు అని దీనికి ప్రజాప్రతినిధులు సమాదానం చెప్పాలన్నారు ఈకార్యక్రమంలో పోలెబోయిన భార్గవ్, మహేష్, కిరణ్, అట్టం లక్ష్మయ్య తదితరులు పాల్గోన్నారు.

## 5వ రోజుకు చేరిన పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

**చిట్యాల, జూలై 10, ప్రభాతవార్త**



పారిశుద్ధ్య కార్మికులను రెగ్యూలర్ చేయాలని, రూ.19,500గౌరవ వేతనం చెల్లించాలని, పిఎఫ్, ఈఎఫ్ఐ ప్రమాద భీమా చెల్లించాలని డిమాండ్ చేస్తూ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి ఐదవ రోజుకు చేరింది. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డికి పారిశుద్ధ్య కార్మికులు వినతి పత్రాన్ని అందజేసి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. కార్యక్రమంలో నాయకులు మేదరి రాజేందర్, జిల్లెల కుమార్, అంకం సదానందం, గోల్కోండ మొగిలి, ఎనగందుల సంపత్, నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గర్ల్స్‌హాస్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి



**నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త**

నర్సంపేట డివిజన్ కేంద్రంలో చెన్నారావుపేట మండలంలో కొత్తగా ఏర్పాటు అయిన సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని నర్సంపేట ఆర్డీవోకి వినతిపత్రాన్ని ఏఐఎఫ్‌డిఎస్ నాయకులు అందించారు. అనంతరం ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ దుగ్గొండి మండలానికి చెందిన సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లోఎక్కడ సరైన వసతులు లేక ప్రజాప్రతినిధులు కమిషనర్లకు కక్కుర్తిపడి చెన్నారావుపేట మండలంలో పాటుబడ్డ ప్రైవేట్ భవనంలో పాములతేళ్లు రాత్రులు గబ్బిలాలతో హాస్టల్ మధ్యలోనే చెత్త కుప్పల తోటి విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అలాగే హాస్టల్లో కరెంట్ సౌకర్యం, సిసి రోడ్డు లేకపోవడం ఓపెన్ డ్రైనేజీతో కనీసం పిల్లలు తినలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. తక్షణమే ఆర్డీవో స్పందించి ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని అలాగే సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌కు కొత్త భవనాలు ఏర్పాటు చేయాలని ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్, అజయ్, నరేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త**

విశ్వవాణి పబ్లిక్ స్కూల్‌లో 2003-2004 ఎస్సెస్సీ విద్యార్థుల అపురూప కలయిక నర్సంపేట పట్టణంలో విశ్వవాణి పబ్లిక్ స్కూల్లో 20 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి పసురకొండ కొమ్మాలు సతీమణి శ్రీమతి సరోజన ముఖ్య అతిథులుగా విచ్చేయగా పాఠశాల ఉపాధ్యాయులు గుంటి వీరప్రకాష్ అద్యక్షత వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆ రోజులలో పాఠశాల పాఠశాలతో ఉపాధ్యాయులతో మరియు స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులలో చాలా మంది డాక్టర్, కానిస్టేబుల్, రిజిస్టర్ ఆఫీసులు జూనియర్ అసిస్టెంట్, సివిల్ సప్లేలో, ఉపాధ్యాయులు స్థిరపడడం చూసిన ఉపాధ్యాయుల బృందం సమాజానికి మంచి పౌరులను అందించామని గర్వపడ్డారు.

## నేతకానిలు రాజకీయంగా, ఆర్థికగా ఎదగాలి

### జాతీయ కన్వీనర్ శ్రీనివాస్



**ఏటూర్‌నాగారం, జూలై 10, ప్రభాతవార్త:**

నేతకానిలు రాజకీయంగా, ఆర్థికంగా మరియు విద్యా , ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందాలని జాతీయ నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం మరియు జాతీయ ఎస్టీ, ఎ స్సీ, బీసీ మైనార్టీ సెల్ కన్వీనర్ గోమాత శ్రీనివాస్ అన్నారు స్థానిక శ్రీనివాస పంక్షన్ హాలులో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు ఏస్కూరి రాజమళ్ల అధ్యక్షతన జరిగిన సమావేశానికి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 15 లక్షల పై చిలుకు జనాభా కలిగిన మనం ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేతనాకి మహర్ సామాజిక వర్గం జాతీయ కో ఆర్డినేషన్ కమిటీలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. అనంతరం నేతకాని మహర్ ఇంటలెచ్యువల్స్ ఫోరం కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్టు లక్ష్మీనారాయణను నియమించారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ నేత, సభ్యులు లక్ష్మీనారాయణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జువ్వాజి తిరుపతి, దుర్గం యల్లయ్య, రత్నం ప్రదీప్, లక్ష్మణ్, మల్లేష్,, నారాయణ, సునారికాని బక్కయ్య, కాంతారావు, రాంబాబు, లక్ష్మీ కాంత్, నర్సింహారావు, నాగరాజు, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతానికి గురై దుక్కిటెద్దు మృతి

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**



మండలంలోని తు పాకులగూడెం గ్రామంలో పిరిల కుటుంబరావుకి చెందిన దుక్కిటెద్దు విద్యుత్ ఘతానికి గురై మరణించడం జరిగింది. బాధితుడు కుటుంబరావు వివరాల ప్రకారం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలనే ఎద్దు విద్యుత్ ఘాతనికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్తు సరిగా లేదనందున వరషం పడినపుడు అటువైపు వెళ్లినపుడు షాక్ వచ్చేదని, దీని వలన పక్కనే ఉన్న పెన్సింగ్ వైరు కూడా ఇటీవల కురిసిన వర్షాలకు కరెంట్ సప్లయ్ జరగడం అయిందని అన్నారు. ఈ విషయం సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. అలాగే తనకు న్యాయం చేయాలని అన్నారు.

## విద్యా కుసుమానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే నన్నపునేని



**నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాలకు అక్కున చేర్చుకుంటూ చిన్న సమస్య నుండి పెద్ద సమస్య వరకు తానే స్వయంగా పర్యవేక్షించడంతో పాటు పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేస్తున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ క్రమంలోనే ఓ నిరుపేద ఆటో డ్రైవర్ బిడ్డకుపై చదువుల నిమిత్తం ఎమ్మెల్యే నరేందర్ అండగా నిలిచారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్‌కు చెందిన ఓ నిరుపేద ఆటో డ్రైవర్ బిడ్డ అడప రిషిక ఎంబీబీఎస్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రంలోనే 466వ ర్యాంకు సాధించి ఉన్నత చదువులు చదవడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సౌమ్య విషయాన్ని కార్పొరేటర్ ముష్కమల్ల అరుణసుధాకర్, ద్వారా తీసుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గతంలో చదివిన కాలేజ్‌లో ఈ ఫీజుకు ఆర్థిక సాయం అందించ సర్టిఫికెట్స్ ఇప్పించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సౌమ్య కుటుంబ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ, సుధాకర్, ముఖ్య నాయకులు ఉన్నారు.

## ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి



**మహబూబాబాద్, జూలై10, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ అధికారులతో అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి ధరకాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన రైతులు తమ చుట్టుప్రక్కల రైతులకు పట్టాలతోపాటు రైతుబంధు కూడా వచ్చిందని మాకు ఉన్న 519/1 సర్వే నెంబర్‌లో గల భూమికిఇంతవరకు ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందలేదని రీ సర్వే చేయించి కొత్తపట్టాపాసుపుస్తకాలు ఇచ్చి రైతుబంధు వచ్చేలా చూడాలని కోరారు. నెల్లికుదురు మండలం కాస్యతండాకు చెందిన బానోతన బుజ్జి తనకున్న భూమి సర్వేనెంబర్ 324/2/1/ఎ లో వ్యవసాయ ం చేసుకుంటుండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి బెదిరిస్తు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మాకు చెందిన వనరులు నాశనం చేస్తున్నారని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొని తమను కాపాడాలని ధరఖాస్తు అందజేశారు. మల్యాల గ్రామానికి చెందిన సిరిపురం రమేష్ తనకు పూర్తిగా కంటిచూపు లేదని ఎలాంటి ఆస్తిపాస్తులు లేక పించన్‌పై జీవిస్తున్నానని తాను డిగ్రీ ఉత్తీర్ణత సాదించి ఖాళీగా ఉన్నానని తనకు దళితబంధు ఇప్పించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 140ధరఖాస్తులు రాగా వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికై ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, సిపివో సుబ్బారావు, డిఈవో రామారావు, డిహెచ్‌ఎస్‌వో సూర్యనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## యదేశ్చగా పశువుల దందా!

### ఛత్తీస్‌ఘడ్ నుండి హైద్రాబాద్‌కు రవాణా

### పక్కా సమాచారంతో పట్టుబడిన లారీ

### ప్రతిరోజు అక్రమంగా సాగుతున్న పశువుల రవాణా

### పోలీసుల అదుపులో డ్రైవర్ మరొక ఇద్దరు

### మూడు పువ్వులు .. ఆరు కాయలుగా లక్షల వ్యాపారం

**మేడారం, ప్రభాతవార్త :**

పశువుల అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో హైద్రాబాద్‌కు చెందిన కొందరు వ్యక్తులు కంటైనర్‌లలో ఛత్తీస్‌ఘడ్ వెళ్ళే సమయంలో సామాగ్రితో వెళ్ళడం తిరిగి వస్తున్న క్రమంలో అమాయక గిరిజనుల వద్ద పశవులను కొనుగోలు చేయడం చేస్తున్నారు. వర్షాకాలం సీజన్‌లో సీజనల్ వ్యాధులు వ్యాపించి జ్వరాల భారిన పడిన గిరిజనులు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకుండా పోయారు. ఇదే సమయాన్ని ఆసరాగా చేస్తున్న హైద్రాబాద్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఇంటికి నాలుగు పశువుల చొప్పున సుమారు 100 పశువుల వరకు కొనుగోలు చేసి లారీల్లో హైద్రాబాద్‌కు రవాణా చేస్తున్నారు. ఈ క్రమంలో ఛత్తీస్‌ఘడ్ నుండి బయలుదేరిన లారీ ఆదివారం రాత్రి తాడ్వాయి సమీపంలోనికి చేరుకుంది. ఈ విషయాన్ని పసిగట్టిన కొందరు సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు. అప్రమత్తమైన



పోలీసులు తమ బలగాలతో తాడ్వాయి ఎస్సై లారీని పట్టుకున్నారు. అందులో పరిశీలించగా రెండు క్యాబిన్‌లలో పశువులు కనిపించాయి. పశువులను కిందకు దించి డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రతి రోజు ఛత్తీస్‌ఘడ్ నుండి లారీల్లో పశువులను తరలిస్తున్నట్లు తమకు కిరాయి ఇస్తున్నామని తెలుపగా లారీ డ్రైవర్ క్లినర్ పశువుల రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. దీనిని బట్టి చూస్తే ఛత్తీస్‌ఘడ్‌లో తక్కువ ధరకు పశువులను కొనుగోలు చేసి హైద్రాబాద్ మటన్ సెంటర్‌లలో ఖబేలాలకు తరలించి ఆవుమాసాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి లక్షల రూపాయలు సంపాదిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ వ్యాపారం యద్ధేశ్చగా సాగడంతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. ఎవెన్యూ అధికారులు దృష్టి పెట్టినట్లు అయితే పశువుల అక్రమ రవాణాను అరికట్టవచ్చునని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.





## వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన పీఓ అంకిత్



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఏటూరునాగారం అంకిత్ ఐఏఎస్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఐటీడీఏ సెక్టోరల్ అధికారులు, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గిరిజన సంక్షేమ సంస్థలకు ఆహార సరఫరా స్టేటస్‌పై డివిజనల్ మేనేజర్ జిసిసిని విచారించగా, డిఎం జిసిసి, సంంధిత గోడౌన్‌లలో స్టాక్ వచ్చిందని, సంబంధిత కమిటీ సభ్యులతో స్టాక్‌ను ధృవీకరించిన తర్వాత సంస్థలకు సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆదేశించారు. తదితర అంశాలపై పీఓ అంకిత్ చర్చించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్(జి) జె.వసంత్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ టిడబ్ల్యూ వై.పోచం, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం.రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టిడబ్ల్యూ ఏ.హేమలత, డివిజనల్ మేనేజర్ జిసిసి, జి.ప్రతాప్‌రెడ్డి, ఆర్‌సిఎం. ఎ.వి.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె

### పడకేసిన పారిశుధ్యం

### కార్మికుల సమ్మెతో చెత్తా చెదారంతో దర్శనమిస్తున్న వీధులు

### సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్, పలు సంఘాల నేతలు

### న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని డిమాండ్

**_ఏటూర్‌నాగారం, జూలై 10, ప్రభాతవార్త:**

తమ న్యాయమైన డిమాండ్ సాధన కోసం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టడంతో పారిశుధ్యం పడకేసింది. పంచాయతీ ఇబ్బంది సమ్మెతో గ్రామాలలోని వీధులు చెత్తా, చెదారంతో దర్శనమిస్తున్నాయి. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కార్మికులు విధులు బహిస్కరించి పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. ఈనెల 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, కారోబార్‌లు, బిల్ కలెక్టర్‌లు సమ్మెలో పాల్గొని తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా సోమవారం నివరధిక సమ్మె ఐదవ రోజుకు చేరడంతో దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు చిట మట రఘు మరియు ఆటో యూనియన్ అధ్యక్షులు ఇర్సవడ్ల కిరణ్, సంఘ సభ్యులు దీక్ష శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట మట రఘు, గ్రామ పంచాయతీ సిబ్బంది జిల్లానాయకులు సర్వ వెంకయ్య తదితరులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు . క రోనా కష్ట కాలంలో పారిశుధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అనేక సంవత్సరాల నుండి చాలీ చాలని వేతనాలతో జీవనం గడుపుతున్నారని ఆవేధన వక్యం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు కార్మికుల శ్రమ ఫలితంగా తీసుకుంటున్నారని, కానీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం జీవో 51ను సవరించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతి పధికన కొత్త నియామకాలు చేపట్టాలన్నారు. కారోబార్‌లు, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. మినిమం బేసిక్ పై 19 వేలు చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ. 15600, కారోబార్‌లు, బిల్ కలెక్టర్‌లకు రూ. 19 500 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరిధిక సమ్మెలో ఏటూర్‌నాగారం మండలంలోని 12 గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికులు, కారోబార్‌లు, బిల్ కలెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయల ధరలను తగ్గించాలని దర్న

### డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ



**మాముసూర్ జూలై10 ప్రభాతవార్త:**
భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన కూరగాయల ధరలను తగ్గించాలని వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్యారపు సాంబమూర్తి మాట్లాడుతూ గత నెల రోజులుగా దేశంలో కూరగాయలు సామాన్య మానవులు కొనుక్కునే పరిస్థితుల్లో లేవని టమాట ధర 150 రూపాయలు ఉందని, టమాటా పచ్చిమిర్చి సామాన్యులు వండుకునే పరిస్థితిలో లేరని, గతంలో నిత్యవసర వస్తువులు నూనె, పప్పులు కొనలేక పేదలు మూడు పూటలు కాస్త రెండు పూటలు మాత్రమే తినేలా మారుతుందని అన్నారు. వంటగ్యాస్ ధర పెంచి దేశంలో పేదరికంను పెంచి పోషిస్తూ మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టుగా ఈ ప్రభుత్వాలు చొరవ తీసుకొని బాధ్యతగా నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ పెద్ద సంఖ్యలో ప్రజలతో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామ సందీప్, జిల్లా కమిటీ సభ్యులు తాతస్వాతి, అనూష రజియా, చరన్ బేతి రాజేష్ చిరంజీవి గోగుల బాబు దీప తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెకు సర్పంచుల మద్దతు



**భీమదేవరపల్లి జూలై10 ప్రభాతవార్త:**
మండల పంచాయతీ కార్మికుల సమ్మె మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట మండల పంచాయతీ కార్మికుల సంఘం ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఐదో రోజుకు చేరిన సమ్మెకు మద్దతుగా సర్పంచుల ఫోరం మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్టీపర్పస్ విదానాన్ని రద్దు చేమాలని పంచాయతీ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తూ లైఫ్ ఇన్సూరెన్స్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని చేస్తున్న కార్మికుల డిమాండ్ కు సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గద్ద సమ్మయ్య కార్మికుల సంఘం వైస్ ప్రెసిడెంట్ భువనగిరి పోచయ్య కోశాధికారి వేముగంటి రాజేష్ కార్యవర్గ సభ్యులు గ్రామపంచాయతీ కార్యికులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకై అన్ని గుర్తింపు పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి

**భద్రాచలం ప్రభాతవార్త:**
గిరిజన దర్బార్‌లో అర్జీలు సమపర్పించడానికి వచ్చే ఆదివాసీ గిరిజనులు వారికి సంబందించిన అన్ని గుర్తింపు పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామని ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ, సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్, అధికారిక పనులపై వెళ్లినందున స్టాటికల్ ఆఫీసర్ సురేష్ బాబుతో కలిసి గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఉద్యానవనాధికారి అశోక్‌కుమార్, డిటి ఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, మనేజర్ ఆదినారాయణ, గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకులు కృష్ణార్జునరావు, ప్రమీల భాయ్, జేడీఎం హరికృష్ణ, హెచ్ఈఓ దుర్గయ్య, సిబ్బంది వెంకటేశ్వర్లు, సుగుణ, బాలమల్లు, రాజా చార్యులు, రాందాస్, నాగభూషణం పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి



**మాముసూర్ జూలై10 ప్రభాతవార్త:**
అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు బ్లాక్ డ్రెస్ కోడ్ తో పాదయాత్రను నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి టి రాజేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోని వచ్చినప్పటి నుండి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగ పెరిగినా అంగన్వాడి ఉద్యోగుల వేతనాలు పెంచడం లేదన్నారు. 2018లో టీచర్లకు 1500 హెల్పర్స్‌కు 750 రూపాయల మినీ వర్కర్స్‌కు 1250 కేంద్ర ప్రభుత్వర కేంద్ర వాటా తన బడ్జెట్లో 40 శాతం తగ్గించడం జరిగింది. వర్కర్స్ కనీస వేతన పెన్షన్ ఈ ఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని 2022లో ఏప్రిల్ 15న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు 1972 చట్టం ప్రకారంగ డ్యూటీ అర్హులుగా తెలియజేసి వెంటనే గ్రాడ్యుటిని అంగన్వాడి ఉద్యోగులకు చెల్లించలని సుప్రీంకోర్టు తీర్పును గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులకు చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పును నిర్మల, సెక్టార్ కమిటీ నాయకులు అనిత, జిల్లా కోశాధికారి వి.లక్ష్మి సత్యవతి, అరుణ, నిర్మల, కేతమ్మ, విజయ, వనిత కె.నిర్మల, జి.సత్యవతి, గున్నాల అరుణ, నిర్మల, కేతమ్మ, విజయ, వనిత కె.నిర్మల, జి.సత్యవతి, గున్నాల ప్రభాకర్, ఎండి యాకూబ్ పాషా, ఉపేందర్, శ్రీను, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పలాలు అందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం

### మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి

**ఎల్కతుర్తి జూలై10 ప్రభాతవార్త:**
పేదప్రజలకు సంక్షేమ పలాలు అందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ పల్లె పల్లెల్లెకు ప్రవీనన్న కార్యక్రమంలో భాగంగా మండల నాయకులతో కలిసి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి అనంతరం ఇంటింటికి పర్యటించారు. పార్టీలో చేరిన యువకులకు మహిళలకు పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగ పెరిగాయాని అన్నారు. సేవాబు సంతోషంగా కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమ పలాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి, ప్రదాన కార్యదర్శి గొర్రె మహెందర్, భాబపేట ఎంపిటిసి ఇంధ్రసేనారెడ్డి, సర్పంచులు చల్లా మల్లారెడ్డి, దాట్ల రాములు, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహెందర్, గ్రామశాఖ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల సుమన్, గ్రామశాఖ యూత్ అధ్యక్షులు సతీస్, కేశవాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు ఈర రమేశ్, ఆరెపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని రవిందర్, గోపాల్‌పూర్ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, పెంచికల్‌పేట గ్రామశాఖ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, సూరారం గ్రామశాఖ అధ్యక్షులు మొలుగూరి భాస్కర్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రత్నాకర్ రావు, బోయినపల్లి బాబురావు, కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన దళిత హక్కుల పోరాట సమితి



**ఎల్కతుర్తి జూలై10 ప్రభాతవార్త:**
ఎల్కతుర్తి ధళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు నిమ్మల మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం హన్మకోండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధలితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విపలం అయ్యిందని ధళిత బంధు ప్రతి ఒక్కరికీ అందేల ఎమ్మెల్యేల జోక్యం పారదర్శకంగా ఉండేలా చూడాని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ఇంటి స్థలం ఉన్న పేదవారికి జివో నంబర్ 58,59 ప్రకారం భూ పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్, ఉపాధ్యాక్షులు రాసమల్ల కుమార్, మాలోతు శంకర్ నాయక్, మునిగాల భిక్షపతి, వేల్పుల ఉపేందర్ మద్దెల ఎల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ సెంటర్ ప్రారంభం

### తపాల శాఖ పర్యవేక్షకులు యం.నరసింహస్వామి




**మాముసూర్ జూలై10 ప్రభాతవార్త:**
వరంగల్ పట్టణంలోని శంభునిపేట, రంగశయిపేట పరిసరాల ప్రాంత ప్రజలకు కోసం సోమవారం శంభునిపేట, రంగశాయిపేట సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక ఆధార్ శిబిరం కేంద్రంలో ఆధార్ డెమోగ్రాఫిక్ క్రింద పేరు, చిరునామా, పుట్టిన తేదీ, లింగము, మొబైల్ నెంబర్, ఫొటో మార్పిడి ఈ మెయిల్, బయోమెట్రిక్ అప్డేట్ కోసం చేతి వేలిముద్రలు తీసుకోవడం జరుగును. ఐరిస్ స్కాన్ ద్వార కొత్త ఆధార్ కార్డు ఐదు సంవత్సరాల వయసు లోపు ఉన్న పిల్లలకు ఉచితంగా ఆధార్ కార్డు తీయబడును. శంభునిపేట, రంగశాయిపేట వరంగల్ పట్టణ మరియు పరిసరాల ప్రాంత ప్రజలు ఈ సదవ కాశాన్ని వినియోగించు కోగలరని యం.నరసింహస్వామి తపాల శాఖ పర్యవేక్షకులు, వరంగల్ డివిజన్ వారు తెలియజేసారు. ఈ ఆధార్ ప్రత్యేక శిబిరం విస్తృత ప్రచారం కొరకు ఎం.సుమన్ గౌడ్, సహాయ పర్యవేక్షకులు, వరంగల్ సౌత్ సబ్ డివిజన్, ఎల్.సైదా నాయక్ సహాయ పర్యవేక్షకులు మహబూబాబాద్, ఎం.వెంకన్న మార్కెటొంగ్ నాయక్ సహాయ పర్యవేక్షకులు మహబూబాబాద్, ఎం.వెంకన్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వరంగల్, ఎండి.ఖలీల్ హెడ్ పోస్ట్ మాన్ వరంగల్, ఎం.రాజబాబు మెయిల్ వర్సెస్ వరంగల్, సంత్ చౌహన్, స్టెనో వరంగల్ కే.శ్రీకాంత్ ఆధార్ ఆపరేటర్ ధర్మారం, వరంగల్ పట్టణ ప్రజలు తపాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# రామకృష్ణయ్య హత్యపై జాతీయ ఎస్సీకమిషన్‌లో డీబీఎఫ్ ఫిర్యాదు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విశ్రాంత ఎంపీడీవో దళితుడైన రామకృష్ణయ్య హత్యపై దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేసింది. సోమవారం డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులికల్పన ఆధ్వర్యంలో రామకృష్ణయ్య కుమారుడు అశోక్, గ్రామస్థులతో కలిసి హైదరాబాద్‌లోని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ పేదలకు భూమి హక్కులకోసం సమాచార హక్కు చట్టాన్ని సాధనంగా ఉపయోగించి పేదలకు సహకారం అందించాడని గుర్తుచేశారు. ఈ హత్యపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే విచారణ అధికారిగా ఉన్న జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డిని తొలగించి మరో ఏసీపీని విచారణ అధికారిగా నియమించాలన్నారు. ఇప్పటికే ఎస్ఐని సస్పెండ్ చేసినందున నర్మెట సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికే 12మంది నిందితులను అరెస్టు చేసినందున హత్యకు కారకులైన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, గుజ్జ సంపత్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, మరో 25మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి హత్యకేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రామకృష్ణయ్య కుటుంబానికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



## వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

చిల్పూర్, జూలై 10 ప్రభాతవార్త :



మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గ్రామానికిచెందిన చింతల వెంకటయ్య మరణించినందున ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే రాజయ్యసందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగరి రవి, ఉపసర్పంచ్ వంశీ, మాజీ మండల అధ్యక్షులు పొలాపెల్లి రంజిత్‌రెడ్డి, అలుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

జఫర్‌గడ్, జూలై 10 ప్రభాతవార్త :



జీపీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్‌చేశారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా మండలపరిషత్ కార్యాలయం ఎదుట నిరవదిక సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీపీ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలుచేయాలని, చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు వివేక్, నర్సింగం, ఎల్లయ్య, సురేష్ పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల జీతాలు పెంచాలని ధర్నా

చిల్పూర్, జూలై 10 ప్రభాతవార్త :

మండలంలోని రాజవరం గ్రామంలో సోమవారం పారిశుధ్య కార్మికులు సర్పంచ్, ఎంపీటీసీల ఇంటి ముందు ధర్నా చేశారు. పారిశుధ్య కార్మికుల ధర్నా నేపథ్యంలో గ్రామ సస్యశ్యామలం కోసం రాజవరం గ్రామసర్పంచ్ ఎంపీటీసీ రోజువారి కూలీలతో పారిశుధ్య పనులు చేయిస్తుండగా వారికి జీతాలుపెంచాలని, పర్మినెంట్ చేయాలని పాల్గొన్నారు.



## సీసీరోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 10 ప్రభాతవార్త :



డివిజన్‌కేంద్రంలోని 9వార్డులో వార్డుసభ్యురాలు గోనెల రేణుక ఉప్పలయ్య ఆధ్వర్యంలో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ టి.సురేష్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కొరకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప్రగతి లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సహకారంతో గ్రామంలో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా వార్డులో నాలుగు లక్షల జీపీ నిధులతో సీసీరోడ్డుపనులను ప్రారంభించినట్లు తెలిపారు. నాణ్యతా లోపం లేకుండా సీసీరోడ్డుపనులు పూర్తిచేయాలని తెలిపారు. వార్డులలో సమస్యలను వార్డుసభ్యులు తన దృష్టికి తీసుకవచ్చి వాటి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచుతానని సర్పంచ్ తెలిపారు. గన్ను నర్సింహులు, ఎంపీటీసీ మునిగెల రాజు, నర్సింహులు, ఈవో సత్యనారాయణ, వార్డుసభ్యులు కొలిపాక వేణు, పాల్గొన్నారు.

## ఇప్పగూడెంలో తాళంవేసిన ఇంట్లో చోరీ

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 10 ప్రభాతవార్త :



మండలంలోని ఇప్పగూడెం గ్రామానికిచెందిన యాతం రమేష్ అనే వ్యక్తి గత శుక్రవారం తన ఇంటికి తాళంవేసి హైదరాబాద్‌లోని తన కుమారుల వద్దకు వెళ్లాడు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి గ్రామంలోని తన ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి తన ఇంటికి వేసిన తాళం ఎవరో గుర్తు తెలియని దొంగలు పగులగొట్టడం గమనించారు. తన ఇంట్లోకి వెళ్లిచూడగా ఇంట్లోని బీరువాలోగల నాలుగుతులాల బంగారు ఆభరణాలు, 40తులాల వెండి ఆభరణాలు అపహరించినట్లు నిర్ధారించుకుని తరువాత స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసునమోదు చేసి క్లూస్ టీంను రప్పించినట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని త్వరలో దొంగలను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

## గ్రామసభను బహిష్కరించిన వార్డుసభ్యులు

జఫర్‌గడ్, జూలై 10 ప్రభాతవార్త :



జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభను బహిష్కరించి నట్లు వార్డుసభ్యులు కాట సుధాకర్, కుక్కల ఎల్లయ్య తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పనులకు ఇదివరకు చెల్లించిన బిల్లులను మళ్లీ తిరిగి ఎంబీల రూపంలో రావడంతో దీనిపై వార్డుసభ్యులు నిలదీయడంతో ఎలాంటి ఆధారాలు సైతం చూపలేదని వారు అన్నారు. అంతేగాకుండా 14వ ఫైనాన్స్‌కు సంబంధించిన డబ్బులు సైతం సర్పంచ్, ఉపసర్పంచ్ ఖాతాలో పడడంతో ఇంతవరకు వార్డుసభ్యులకు సైతం తెలుపకుండా అట్టి డబ్బులు ఇష్టానుసారంగా వాడుకున్నారని, దాని వివరాలు సైతం అడిగితే చెప్పడంలేదని అన్నారు. వీటి వివరాలు తెలియచేయకపోవడంతోనే గ్రామసభను బహిష్కరించడం జరుగుతుందని, అధికారులు దీనిపై విచారణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు అయోషాబేగం, కొమురమ్మ, సారంగం, శివరాజు పాల్గొన్నారు.

## గ్రీన్‌వుడ్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డీఈవోకు వినతి

జనగామ టౌన్, జూలై 10 ప్రభాతవార్త :

విద్యార్థులను భూదందాలలో వాడుతున్నటువంటి గ్రీన్‌వుడ్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని జనగామ ఏబీవీపీ నాయకులు సోమవారం డీఈవో కె.రాముకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఏబీవీజీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ స్థానిక జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామంలో గ్రీన్‌వుడ్ హైస్కూల్‌లో విద్యార్థులను సదరు స్కూల్ ప్రిన్సిపాల్ తన యొక్క సొంత భూమి గొడవల్లో విద్యార్థులను అడ్డుగా పెట్టుకుని అక్కడకు వచ్చినటువంటి డోజర్ ట్రాక్టర్‌కు ఎదురుగా విద్యార్థులను కూర్చొబెట్టి సెటిల్‌మెంట్లు చేస్తున్నటువంటి స్కూల్ ప్రిన్సిపాల్‌పై వెంటనే దర్యాప్తు చేసి ఆ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డీఈవోకు వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. వంశీ, నితిన్, పరిషి తదితరులు పాల్గొన్నారు.

# పాతపెన్షన్ సాధన సంకల్పరథయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

జనగామ టౌన్, జూలై 10 ప్రభాతవార్త :



టీఎస్‌సీపీఎస్‌ఈయు (తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్) ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు సంబంధించిన గోడపత్రికను రాష్ట్ర శాఖ బాధ్యులు డాక్టర్ వెంకటస్వామి ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి, ఇరిగేషన్ నీటిపారుదల శాఖలోని వివిధ విభాగాలలో, కలెక్టరేట్‌లో సీపీఎస్ నాయకులు జనగామ జిల్లా అధ్యక్షులు లక్ష్మణమూర్తి, అనిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమూర్తి, బుచ్చన్న, డాక్టర్ అన్వర్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కె.జీవన్‌కుమార్, సంగరవి, డాక్టర్ మహేష్, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ విద్యావతి, డాక్టర్ విశ్వనాథ్, వంశీకృష్ణ, అశోక్, వివిధ సంఘ బాధ్యులు, మిత్రులు మద్దతు తెలుపుతూ ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులు అందరికి సీపీఎస్ విధానం రద్దుచేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ జూలై 16నుంచి జూలై 31వరకు జరిగే పాత పెన్షన్ సాధన రథయాత్రలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ప్రయోజనాలను రైతులకు అందిండచమే సహకారసంఘం లక్ష్యం




**రఘునాథపల్లి, జూలై 10 ప్రభాతవార్త :** రైతుసంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పలు ప్రయోజనాలను రైతులందరికి అందించడమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లక్ష్యమని కంచనపల్లి పీఏసీఎస్‌చైర్మన్ చీమలపాటి రవీందర్ అన్నారు. మండలంలోని కంచనపల్లి పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగిన సొసైటీ మహాజన సభకు సుమారు 350మంది రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా ప్రభుత్వం నుంచి లభించే పలు ప్రయోజనాలు రైతులకు అందిస్తున్నామని, అందులో భాగంగానే సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అంతకుముందు సభ జరుగుతుండగా ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు డైరెక్టర్లు ముందుగా కార్యవర్గ సమావేశం నిర్వహించకుండా మహాజన సభ నిర్వహహించడంతో వారు సభను వాకౌట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో పీఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్, సీఈవో వంగ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ మూడుధర్మ, డైరెక్టర్లు వీరస్వామి, ఏలియా, దామోదర్‌రెడ్డి, సౌందర్య, రవి, విజయ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైయస్సార్ తెలంగాణ పార్టీని గెలుపించాలి

**తొర్రూరు, జులై 10, ప్రభాతవార్త,**



రాబోయే శాసనసభ ఎన్నికల్లో వైయస్సార్ తెలంగాణ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకులు పంజాల యాకేందర్ గౌడ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికులవలె పనిచేయాలని కోరారు. పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసీ బడుగు బలహీన వర్గాల వారికి రైతులకు అండగా ఉంటుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలను ప్రజలు నమ్మడం లేదని విమర్శించారు. వైయస్సార్ తెలంగాణ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పంజాల సాయి గౌడ్, నాయకులు శ్రీకాంత్, శేఖర్, వంశీ, శ్రీను, అశోక్, రాములు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనకార్మికులకు వేతనాలు చెల్లించాలి

**గార్ల, జులై10 ప్రభాతవార్త:** పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా మద్యాహ్న భోజన కార్మికులకు వెంటనే వేతనాలను చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలను చెల్లించాలని సిఐటియు మండల కమిటి ఆద్వర్యంలో మద్యాహ్న భోజన కార్మికులు మండల కేంద్రంలోని విద్యావనరుల కార్యలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతు గతయేడాది బడ్జెట్ సమావేశాలలో మద్యాహ్న భోజనకార్మికులకు 2వేలరూపాలు చెల్లిస్తామని కేసిఆర్ ప్రకటించిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్యాహన భోజన పథకం అక్షయపాత్రకు అప్పగించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 11, 12, 13 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర వ్యాప్తసమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కార్మికులు రేణుక, కలమ్మ, అనసూర్య, అలివేలు, రమాదేవి, పద్మ, నాగమణి, దేవి, పూలమ్మ, సునిత, చిట్టి, తదితరులున్నారు.



## గ్రామపంచాయితీ కార్మికుల నూతనకమిటి ఏకగ్రీవం

**గార్ల, జులై10 ప్రభాతవార్త:**



మండల గ్రామ పంచాయితీ కార్మికుల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర ఉపాద్యక్షులు బండ్ల అప్పిరెడ్డి, సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ ఆద్వర్యంలో మండల గ్రామపంచాయితీ కార్మికుల నూతన కమిటి అద్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన పిడమర్తి దాసు, ప్రధానకార్యదర్శిగా ముల్కనూరు పంచాయితీకి చెందిన సయ్యద్ దస్తగిరి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా కమిటి సభ్యులుగా ఉపేందర్, కుమార్, సైదులు, భద్రు, రాంబాబు, కిషన్, అశోక్, శారధ, బంగారయ్య, తిరుపతయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కమిటి తెలిపింది. గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని నూతన అద్యక్ష, ప్రధానకార్యదర్శి దాసు, దస్తగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాటానికి మావంతు కృషిచేస్తామని హామీఇచ్చారు.

## జనరంజక నాయకుడు జయంత్

**- ప్రధాని కితాబు**

**పరకాల, జులై 10, ప్రభాతవార్త**

పరకాల ప్రాంత బిజెపి యువ నాయకుడు ఆర్‌పి. జయంత్‌లాల్ జనరంజక నాయకుడని ప్రధాని కితాబు ఇచ్చారని పరకాల కౌన్సిలర్, బిజెపి జిల్లా నాయకుడైన ఆయన తెలిపారు. ప్రధాని వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఘనంగా స్వాగతించినట్లు తెలిపారు. ప్రధానిని నేరుగా కలుసుకోవడం తన అదృష్టమని అన్నారు. అంతటి అరుదైన ప్రశంస లభించడం పట్ల రాష్ట్ర నాయకులను పట్టణ నాయకుల వరకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవనందిస్తానని జయంతిలాల్ తెలిపారు.

## ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**కురవి, జూలై10, ప్రభాతవార్త**

ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో ఇండ్లు కట్టించి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని సిపిఐ కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు గుడిసెవాసులతో కలసి ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు ప్రైవేటు వ్యక్తుల కొమ్ముకాస్తూ పేదలు వేసుకున్న గుడిసెలపై దాడులు చేయించడం అమానుషం అని తీవ్రంగా విమర్శించారు. పేదలు వేసుకున్న గుడిసెలను రెవెన్యూ అధికారులు గుర్తించి వాటిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అట్టి భూములను కాపాడుకునే వరకు పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లుసుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కర్ణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, వెంకన్న, అప్పల వెంకన్న, కృష్ణ, గుట్టయ్య, సుజాత, అనిత, ఉమ పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**రఘునాథపల్లి, జూలై 10 ప్రభాతవార్త :**




ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు దీనిపై అవగాహన కలిగి ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ బాలనగర్ డివిజన్ కార్పోరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కుర్చపల్లి, ఇప్పగూడెం గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయన బ్యాగులు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణి చేశారు. ఈసందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ఆంగ్ల బోధన చేపట్టిందని, మన ఊరు మనబడి ద్వారా పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి గ్రామాల్లోని పాఠశాలలను కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముత్తారంలో కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

**పాలకుర్తి, జూలై 10 ప్రభాతవార్త :**



మండలంలోని ముత్తారం గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆమె అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టుమిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పిచ్చమ్మ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పి. శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి. మదార్, మార్కెట్‌కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, రాఘవరావు, కృష్ణమూర్తి, మాధవి, ఉపేందర్, సైదులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

**తొర్రూరు, జులై 10, ప్రభాతవార్త,** డివిజన్ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు రోహిణి పాల్గొని విద్యార్థులకు పుస్తక జ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి వేదికలని అన్నారు. పాఠశాలలో వైవిద్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు పుస్తక ఆకారంలో కూర్చొని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## డోర్నకల్‌లో ఓటు అడిగే హక్కు నా ఒక్కడికే ఉంది

కురవి, జూలై10, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నా ఒక్కడికే ఇక్కడ ఓటు అడిగే హక్కు ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని సుదనపల్లి, బంజారతండా, లచ్చతండా, కందికొండ, మాలోతుతండా, జాటోతు తండా, బోడ తండా, భూక్య తండా తదితర తండాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఏ తండాకెళ్లినా తాను వేసిన రోడ్డే ఉందని, గతంలో తండాలకు వెళ్లాలంటే చెప్పులు చేతపట్టుకొని బురుదలో వెళ్లేవారమని తెలంగాణ వచ్చాక ఆ పరిస్థితి లేదన్నారు. సిఎం కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా చేసి నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. సిఎం



రైతుపక్షపాతి అని నిత్యం రైతుల సమస్యలు తెలుసుకొని వారికి ఉపయోగపడే సంక్షేమ పథకాలనే ప్రవేశపెడుతున్నారని అన్నారు. ప్రజలకు తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఇతర ప్రాంతాల నుండి వచ్చిన నాయకుల మాయమాటలు ఇక్కడి ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటూ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఎంపిపి, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ

భూపాలపల్లి, జూలై10, ప్రభాతవార్త



పోలీస్‌స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంకు వచ్చిన పిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సురేందర్‌రెడ్డి వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, అలాగే పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారి సమాచారం పోలీసులకు తెలియ పరచాలని ఎస్పీ కోరారు.

## డిహెచ్‌పిఎస్ ఆద్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

భూపాలపల్లి, జూలై10, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి డిహెచ్‌పిఎస్ ఆద్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించటం జరిగింది. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య మాట్లాడుతూ దళిత బందు పథకంను సమగ్రంగా అమలు చేయాలని, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులకు ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోసప్, కుమారస్వామి, సంధ్య, రవి, లావణ్య, సుస్మిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి హేయమైన చర్య

కురవి, జూలై10, ప్రభాతవార్త

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి దిప్సితధర్, నాయకులపై టిఎంసి గుండాలు దాడిచేయడం హేయమైన చర్య అని వెంటనే వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జ్యోతిబసు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ప్రశాంతంగా జరుగాల్సిన ఎన్నికలు టిఎంసి గుండాల వల్ల హింసాత్మకంగా మారాయన్నారు. బెంగాల్‌రాష్ట్రంలో చాలాచోట్ల టిఎంసి రిగ్గింగ్‌కు పాల్పడిందని, హింసాత్మక ఘటనలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. వెంటనే టిఎంసి ప్రభుత్వాన్ని రద్దుచేయాలని లేనియెడల పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, నాయకులు మహేష్, ప్రవీణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణుడే

కురవి, జూలై10, ప్రభాతవార్త



గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణుడేనని త్రైత సిద్ధాంతం-ప్రభోధసేవా సమితి ఇందూ జ్ఞానవేధిక గుండుపూడి కమిటీ అధ్యక్షుడు కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని తట్టుపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండ్రము అనే పదం నుండి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చన్నారు. ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమిపై భగవంతునిగా జన్మిస్తే ఆయనను గురువు అంటామన్నారు. గురువు గుండ్రాయి లాంటివాడని గుండ్రాయికి మొదలు, చివర ఉండదని పరమాత్మ కూడా ఆది, అంతం లేనివారు కాబట్టి అలా పోల్చడం జరిగిందన్నారు. ప్రతి మనిషి త్రైత సిద్ధాంత భగవద్గీత చదివి గురుపౌర్ణమి రోజున శ్రీకృష్ణ పరమాత్మనే గురువుగా పూజించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు అంజి, ఉమేష్, శివ వరప్రసాద్, భారతి, ఉపేంద్రమ్మ, శైలజ, ఉష, అనిత, రోహిత్, సుజాత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప రథయాత్రకు పిఆర్‌టియు సంపూర్ణ మద్ధతు

మహబూబాబాద్ రూరల్, జూలై10, ప్రభాతవార్త




పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు పిఆర్‌టియు సంపూర్ణ మద్ధతు ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. సోమవారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ఉద్యోగ ఉపాద్యాయులు స్వచ్ఛందంగా రథయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్పోరేట్ సంస్థలను పెంచిపోషించే విధంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న లోపభూయిష్టమైన విధానాల ద్వారా ఉద్యోగ ఉపాద్యాయ పెన్షనర్‌లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగముణి, రవి, ఓంకార్, అశోక్, మురళి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పొడుపట్టాలు వచ్చిన వారు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలి

బయ్యారం, జూలై10, ప్రభాతవార్త

మండలంలోని పొడుభూముల పట్టాలు తీసుకున్న రైతులందరు రైతుబంధు కోసం ఆన్‌లైన్‌లో ధరకాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంజి సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నాడు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. రైతుబంధు పోర్టల్‌లో రైతుల పేర్లు ఆన్‌లైన్‌కు నేటితో చివరితేది అని తెలిపారు. డాక్యుమెంట్స్ ఇవ్వని రైతులందరు తమ క్లస్టర్‌లలో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని కోరారు. రైతు ఆధార్‌కార్డు జీరాక్స్, బ్యాంకు ఖాతాబుక్, పట్టాదారుపాస్‌పుస్తకం జీరాక్స్ ప్రతులను వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గాని సమర్పించాలని తెలిపారు. డాక్యుమెంట్స్ ఇవ్వని రైతులకు రైతుబంధు డబ్బులు తమ ఖాతాలో జమకావని తెలిపారు. మండలంలోని అన్నిగ్రామాల్లో ఇంకా 154మంది రైతులు డాక్యుమెంట్స్ ఇవ్వలేదని రైతులు సకాలంలో డాక్యుమెంట్స్ సమర్పించాలని కోరారు.

## పెండింగ్ బిల్లులతో విద్యార్థుల పస్తులు

మహబూబాబాద్ రూరల్, జూలై10, ప్రభాతవార్త



జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిపడా భోజనం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ అన్నారు. సోమవారం సంబందిత హాస్టల్‌లో విద్యార్థులతో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నా భోజనం పెట్టలేని దీనస్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. ఇకనైన అధికారులు స్పందించి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోడిశాల మనోజ్, రాజు, మధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న బీఆర్ఎస్ యువజన విభాగం సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 :

ఈ నెల 12న మణుగూరు మండలంలోని గిరిజన భవన్ నందు బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ యువజన విభాగం సమావేశాన్ని ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఏడు మండలాల్లోని వివిధ హోదాల్లో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు అధిక సంఖ్యలో సకాలంలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్విటి ఐదు లక్షలు చెల్లించాలి

*మహబూబాబాద్, జూలై10, ప్రభాతవార్త*

అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటి కింద రూ.5లక్షలు చెల్లించి కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంపూర్ణ, స్నేహబిందులు కోరారు. సోమవారం అఖిలభారత డిమాండ్స్ డే సందర్భంగా స్థానిక ఎన్టిఆర్ స్టేడియం నుండి ధర్నాచౌక్ వరకు భారీ ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ.. ఐసిడిఎస్ రంగానికి కేంద్రప్రభుత్వం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించలేదని ప్రతి యేటా నిధులలో కోత విదిస్తుందని విమర్శించారు. అంగన్వాడీ ఉద్యోగులకు పనిబారం విపరీతంగా పెరిగింది గాని వేతనం మాత్రం పెరుగలేదన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సుప్రింకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి చెల్లించాలని ప్రధాన



డిమాండ్స్‌తో దేశవ్యాప్తంగా జూలై 10న అంగన్వాడీల డిమాండ్స్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో అంగన్వాడీ రంగాన్ని ఎత్తివేయాలని ప్రయత్నిస్తుందని, ఎన్ఈపిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ రంగాన్ని రక్షించుకోవడం కోసం రాబోయే కాలంలో జరిగే పోరాటాలకు విస్తృత మద్దతు తెలియజేయాలని వారు కోరారు. అంగన్వాడీ సమస్యలపై అఖిలభారత డిమాండ్స్ డే నిర్వహిస్తున్న సందర్భంగా ముందస్తుగానే రాష్ట్ర కమీషనర్, జిల్లా పిడి, ప్రోజెక్టు సిడిపివోలతో అనుమతులు తీసుకున్నప్పటికీ అధికారపార్టీ సంఘం తొత్తులుగా మారిన జిల్లా అధికారులు



కొంతమంది అనుమతి లేదని మీ మీద చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు పాల్పడడం సరైన పద్ధతి కాదన్నారు. ఇలాంటి చర్యల వల్ల అధికారపార్టీ సంఘాలకు మద్దతు తెలిపినట్లు అవుతుందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడడం వల్ల జిల్లాలోని అంగన్వాడీలందరు నిరసన తెలుపాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు సరోజ, రఫియా, తిరుపతమ్మ, జ్యోతి, లలిత, మంగమ్మ, స్వరూప, శైలజ, శివకుమారి, అండాలు, సంధ్య, పద్మ, సిఐటియు నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, వాసం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిఎస్ రవిచంద్ర జన్మదిన వేడుకలు



*మరిపెడ, జూలై10, ప్రభాతవార్త*

మండలంలోని ఎల్లంపేట గ్రామశివారు శ్రీలక్ష్మి బాయిలర్ రైస్‌మిల్లు ఆవరణంలో సోమవారం జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డిఎస్ రవిచంద్ర జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిదులు, యువజన సంఘం నాయకుల మధ్య భారీ కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. నాయకులు శాలువాలు కప్పి పూల మాలలు వేసి జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఏ వన్ కాంట్రాక్టర్ అచ్యుతరావు, మున్సిపాలిటి చైర్‌పర్సన్ గుగులోతు సిందూ రకుమారి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, నాయకులు మహేందర్‌రెడ్డి, గుగులోతు వెంకన్న, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఆరవ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె



*మరిపెడ, జూలై10, ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్లు, బిల్‌కలెక్టర్‌లు, మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు అలువాల యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపిడివో కార్యాలయ ఆవరణలో చేపట్టిన సమ్మె సోమవారానికి ఆరవ రోజుకు చేరింది. జీవో 51లో మల్టీపర్పస్‌వర్కర్లతో కారోబార్లు పనిచేయాలని పెట్టిన నిబందన ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జానీమియా, అలువాల యాదగిరి, గుగులోతు నరేష్, కోశాధికారి గంగుల మహేష్, నాయకులు వేణుగోపాలచారి, ఆర్.వెంకన్న, నగేష్, యాకయ్య, నర్సయ్య, వెంకన్న, నరేష్, యాకుబ్, మల్లయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి గెలుపుదిశగా కృషి చేయాలి

*గార్ల, జులై10 ప్రభాతవార్త:*

ఇల్లందు నియోజకవర్గ స్థాయిలో అన్ని బూతుకమిటిలను ఏర్పాటు చేసి బహుజన్ సమాజ్‌పార్టి గెలుపు దిశగా ప్రతిఒక్కరు విధిగా కృషి చేయాలని రాష్ట్ర కోఆఇర్డనేటర్ డాక్టర్ వెంకట్‌చౌహన్ కోరారు. వర్తకసంఘ భవన్‌లో అజ్మీర వెంకన్న ఆద్వర్యంలో సోమవారంపోలీంగ్ బూత్ సమీక్ష సమావే శంలో మాట్లాడుతూ పార్టి గెలుపుకు పూర్తిస్థాయిలో సమిష్టి కృషి ఎం తో అవరమని అందుకు ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## హోంగార్డుకు ఆత్మీయ వీడ్కోలు



*మహబూబాబాద్, జూలై10, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు హోంగార్డుగా అమూల్యమైన సేవలు అందించి పదవీవిరమణ పొందుతున్న ఎస్.కె. హకీమ్‌ను సోమవారం జిల్లా పోలీస్ పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి జోగుల చెన్నయ్య మాట్లాడుతూ.. పదవీవిరమణ ప్రతి ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన సేవలే ఉద్యోగానంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా పేరు ప్రఖ్యాతలు తెస్తాయన్నారు. పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా సేవలందించిన మీ సేవలు మరువమని పదవీవిరమణ అనంతరం ఎలాంటి సమస్య వచ్చినా సంప్రదించవ్చని తెలిపారు. ఇకపై కుటుంబ సభ్యులతో జీవితాంతం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ వాహనంలో లాంచనంగా ఇంటికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సురేష్, లాల్‌బాబు, ఆర్ఎస్ఐ మౌనిక, కుటుంబ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్‌డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

*గార్ల, జులై10 ప్రభాతవార్త:*

ఈవిద్యా సంవత్సరానికి గాను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నందు డిగ్రీ బిఏ. బికాం, బిఎస్సి కోర్సులలో ప్రవేశాలకు అర్హులైన ఆసక్తిగలవారు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల కోఆర్డినేటర్ ఆరెం నరసమ్మ సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. అర్హత కలిగి ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 31తేది వరకు ఆన్‌లైన్‌లో తగిన ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకొని ధరఖాస్తు ఫారం, తగిన ఒరిజనల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జీరాక్స్ కాపీలతో కళాశాలలో సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాలకు 7382929811 సెల్‌నంబర్‌ను సంప్రదించాలని ఆమే పెర్కొన్నారు.

## నేడు సీత్లపండుగను ఘనంగా జరుపుకోవాలి

*గార్ల, జులై10 ప్రభాతవార్త:*

పశుసంపద రక్షణ కోసం గోర్‌బంజరాలు ప్రకృతిని భక్తిగా పూజించే శీత్లపండుగాను మంగళవారం ఘనంగా జరుపుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాళోత్ సురేష్‌నాయక్ పిలుపునిచ్చారు. చిన్నకిష్టాపురం గ్రామంలో నిర్వహించిన ఎల్‌హెచ్‌పిఎస్ సమావేశంలో మాట్లాడుతు గిరిజనులు పెద్దపూసాలకార్తె మంగళవారం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆనవాయితీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులందరు ఒకేరోజు భక్తిగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. జొన్నలు, పప్పుదాన్యాలు నానబెట్టి తయారు చేసిన ముగ్రీని కన్నెపిల్లలు సీత్లభవానీలకు సమర్పిస్తారని, పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఏడుగురు దేవతలు పశువుసంపదను రక్షిస్తుందని గిరిజనుల నమ్మకమన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పెంచిన వేతనాలు అమలు చేయాలి



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై10, ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన కార్మికులకు 2022మార్చిన అసెంబ్లీలో ప్రకటించిన వేతనాలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో యంఈవో కార్యాలయం వద్ద మూడురోజుల పాటు జరిగే టోకెన్‌సమ్మె శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నిర్వహించిన పోరాటాల ఫలితంగా 2022మార్చిలో రూ.2వేల వెతనం పెంచారని తెలిపారు. వేతనాల అమలు కోసం మరల పోరాడి 2023ఫిబ్రవరి 3న జీవో నెం.8ని విడుదల చేశారు కాని నేటికి పెంచిన వేతనాలు అమలు చేయలేదని విమర్శించారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సిఐటియు అండగా నిలుస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించాలని 12న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వేముల రుజన్య, యాకమ్మ, రాధిక, మమత, రేణుక, సుజాత, శైలజ, మైబు తదితరులు పాల్గొన్నారు.

## 12న బిసిల ఆత్మీయ సమ్మేళనం



*మహబూబాబాద్, జూలై10, ప్రభాతవార్త*

ఈ నెల 12న జిల్లాకేంద్రంలోని పెరాల లక్ష్మికట్టయ్య ఫంక్షన్‌హాలులో బిసిల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ కోరారు. సోమవారం అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ాట్లాడుతూ.. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హెచ్ హనుమంతరావు హాజరవుతున్నారని, ఒబిసి హక్కుల కోసం చర్చించుకునేందుకు ఒబిసి నాయకులు, ప్రజాప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినటర్, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య, ఒబిసి నాయకులు సీతారం పాల్గొన్నారు.

## అర్హులందరికి పోడుపట్టాలు ఇవ్వాలి

*గార్ల, జులై10 ప్రభాతవార్త:*

వివక్షత చూపకుండా అర్హులైన పోడుసాగుదారు రైతులందరికి పోడుభూమి హక్కుపట్టాలు ఇవ్వాలని అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతిఒక్కరికి పట్టాలు ఇవ్వాలని కోరుతు పోడుసాగుదారులతో కలిసి సోమవారం గ్రీవెన్‌డే సందర్బంగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించి కోరారు. శేరిపురం ఉమ్మడి పంచాయితీ పరిధి శేరిపురం, దుబ్బతండా కొంతమంది గిరిజనులకు పట్టాలు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. యేండ్ల తరబడి పోడును సాగుచేసుకుంటున్న సాగుదారుల భూములను సర్వేజరిపి హద్దులు కెటాయించి పట్టాలు జారిచేయకపోవడం పట్ల అక్రమాలు తావుఏర్పడి వివక్షత చూపారని ఆరోపించారు. హక్కుపత్రాల జారిపై సమగ్ర విచారణ జరిపి అర్హులందరికి హక్కుపత్రాలు జారిచేయాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో సాగుగిరిజనులు గుగ్గిలవెంకన్న, ఈసంవీరమ్మ, కొట్టెంమంగమ్మ, వాసంరాజారాత్మం, గూర్క కొండయ్య, మాలోత్ బిచ్చ, మాలోత్ దైప్‌సింగ్, పార్వతి, వాసం స్వరూప, ఎట్టిలీలావతి, కిన్నెర వెంకటమ్మ, నక్క నరసింహరావు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# టేకు మొక్కల నరికివేత పై విచారణ

తొర్రూరు,జూలై 10,(ప్రభాతవార్త)

పట్టా భూమిలో విలువైన టేకు చెట్లను నరికివేశారని ఆరోపిస్తూ ఇటీవల బాధితులు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో డివిజన్ కేంద్రంలోని మహబూబాబాద్ రోడ్డులోని 229 సర్వే నెంబర్ భూమిలో ఎకరం 20 గుంటలలో నరికివేసిన టేకు చెట్లను సోమవారం ఆర్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,సర్వేయర్ నవీన్‌లతో కలిసి తొర్రూరు తహసిల్దార్ నాగేంద్రప్రసాద్ సందర్శించి వివరాలు సేకరించారు. ఎన్ని చెట్లు నరికి వేశారుఎంత నష్టం వాటిల్లింది అనే అంశాలపై తహసిల్దార్ ఆరా తీశారు. 40 చెట్లు నరికి వేసినట్లు ప్రాథమికంగా రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు తూర్పాటి పాండు మాట్లాడుతూ విలువైన భూమిని కబ్జా చేసుకుని అందులో ఉన్న టేకు



చెట్లు నరికి వేయడం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 2014నుంచి2020 వరకు పట్టాదారులుగా ఉన్న కిన్నెర యాకయ్యకు చెందిన భూమిని ధరణిలోని లోపాలను తీసుకొని అక్రమంగా పలువురు పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బాధితులు కిన్నెర శ్రీనివాస్,సమ్మయ్య,సమ్మక్క,లక్ష్మి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఓపెన్ ఇంటర్,10వ తరగతిలో ప్రవేశాలు

నెల్లికుదురు, జూలై 10, (ప్రభాతవార్త)



తెలంగాణ ఓపెన్ స్కూల్ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ ఇంటర్,10వ తరగతిలో ప్రవేశాలు ప్రారంభమైనందున ఆగష్టు 10వరకు పొందవచ్చునని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఎచ్ఎం సిఎచ్ జీవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ…పాఠశాల మధ్యలో బడిమానేసిన వారు,రెగ్యులర్‌గా చదువుకోనడానికి వీలుపడని వారు ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఏమైనా సందేశాలు ఉంటే ప్రభుత్వ పాఠశాలకు చెందిన 919908234819ను సంప్రదించవచ్చునని సూచించారు.

## తెలంగాణ క్రీడా పాఠశాలకు పలువురి ఎంపిక

ఇనుగుర్తి, జూలై 10, (ప్రభాతవార్త)



తెలంగాణ క్రీడా పాఠశాలకు నూతన మండలం ఇనుగుర్తి నుండి 25మంది విద్యార్థులు ఎంపికైనట్లు పిఈటి కొమ్ము రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ….మండలాల నుండి వచ్చిన విద్యార్థులకు సెలక్షన్లు కేసముద్రం మండల కేంద్రంలోని పాఠశాలలో 9అంశాలపై నిర్వహించారన్నారు. ఈ నెల 12నుండి అర్హత సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జిల్లా కేంద్రం మహబాద్‌లో నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.

## రాబోవు ప్రభుత్వం కాంగ్రెస్సే

ఇనుగుర్తి, జూలై 10, (ప్రభాతవార్త)



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు.సోమవారం ఈ మేరకు స్థానిక తహశీల్దార్ ఎండి అబిదబిని మర్యాద పూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న రిలే నిరహార దీక్షకు సంఘీభావం ప్రకటించి,పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబురావు, గ్రామశాఖ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు వెంకన్న, ఎస్టీసెల్ జిల్లా నాయకులు గుండు అజయ్, నిమ్మల యాకసాయిలుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రవిచంద్ర జన్మదిన వేడుకలు

నర్సింహులపేట, జూలై 10, (ప్రభాతవార్త)

జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ యువజన నాయకులు డిఎస్ రవిచంద్ర జన్మదిన వేడుకను మరిపెడ మండలంలోని ఎల్లంపేట స్వగృహంలో నిర్వహించుకోగా, మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,వేడుకలో పాల్గొని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ విభాగం అధ్యక్షులు బండి రమేష్,నర్సింహులపేట ఉపసర్పంచ్ కర్ర నాగన్న, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ కొండబత్తిని జగదీశ్వర్, వార్డు సభ్యులు మధార్,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 14న దళితబంధు దీక్షకై తరలిరండి మాలమహానాడు

నెల్లికుదురు, జూలై 10, (ప్రభాతవార్త)



ఈ నెల 14న జిల్లా కేంద్రాల్లోని అయా జిల్లాలో దళితబంధు దీక్షకై చేపడుతున్న కార్యక్రమానికి తెలంగాణలోని అయా జిల్లా మాలలు పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ మాలమహానాడు పొలిట్‌బ్యూరో ఛైర్మెన్ అశోద బాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ…..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గ కేంద్రాల్లో జూలై 14న దళితబంధులో సమన్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న దీక్షకు మాలలు విధిగా హాజరై విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళితబంధులో మాలలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2వ విడుత దళితబంధులో మాలలకు సమన్యాయం చేసేలా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్రకమిటీ నిర్ణయం మేరకు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షలతో స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందచేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చదల యాకాంతం,నాయకులు బొడ్డు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టికెట్‌తోపాటు గెలుపు శంకరన్నదే

ఇనుగుర్తి, జూలై 10, (ప్రభాతవార్త)



మానుకోట ఎమ్మెల్యే టికెట్ ముమ్మాటికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కే దక్కుతుందని,టికెట్‌తోపాటు మూడోసారి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గెలిచి మంత్రికావడం ఖాయమని ఇనుగుర్తి గ్రామపార్టీ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య,సర్పంచ్ దార్ల రాంమూర్తి అన్నారు. సోమవారం మహబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేశారు. బిఆర్ఎస్ నాయకులు జాటోతు హరిచంద్ర,గండు నాగన్న,బొబ్బిలి మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్,పప్పుల వెంకన్న ,మల్లపాక రమేష్, మధు, గోవిందాస్ కృష్ణ, శ్రీశైలం,కుమార్, యాకన్న, వసంత,సురేష్, కళ్యాణ్, శ్రీను, సురేష్, దార్ల బాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు,నోటు పుస్తకాల పంపిణీ

ఇనుగుర్తి, జూలై 10, (ప్రభాతవార్త)



1986..87 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మండల కేంద్రంతోపాటు మండలంలోని చిన్ననాగారం, అయ్యగారి పల్లి ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పూర్వ విద్యార్థుల కమిటీ ఛైర్మన్ వద్దిరాజు చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం రూ.71వేల విలువైన పుస్తకాలు,నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీరాములు,శ్రీనివాస్‌రెడ్డి,బాలకృష్ణ, వెంకన్న, గుర్రం వెంకన్న, మునిగంటి వెంకన్న, లింగయ్య,శ్యామ్,పురుషోత్తం, దేవేందర్, వెంకటేశ్వర్లు,విజయ్, శ్రీనివాస్, యాకాంత,భారతమ్మ,ఉమ, ఉపాధ్యాయులు వేణు,మాధవరావు, రమేష్, నిర్మల, స్వాతి, అజీమున్నీసా, విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌండిన్య సహకారపరపతి సంఘం అధ్యక్షులుగా నాగపురి అశోక్ గౌడ్

తొర్రూరు,జూలై 10,(ప్రభాతవార్త)



కౌండిన్య సహకారపరపతి సంఘం నూతన అధ్యక్షులుగా నాగపురి అశోక్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘం గౌరవ అధ్యక్షులు శామకూరి ఐలయ్య గౌడ్,గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ లు తెలిపారు. కౌండిన్య సహకారపరపతి సంఘం పదవ వార్షిక సమావేశం సోమవారం డివిజన్ కేంద్రంలోని సాయిరాం జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా నాగపురి అశోక్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా కుంభం మహేష్‌కుమార్ గౌడ్, కోశాధికారిగా వరిదల వెంకటేశ్వర్లు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్ మాట్లాడుతూ గౌడన్నల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తున్నదని చెట్లకు పన్ను వసూలు చేసే విధానానికి ప్రభుత్వం స్వస్తి చెప్పిందని గుర్తుచేశారు. రాబోయే సంవత్సరంలో పరపతి సంఘం సభ్యులకు అన్నివేళల్లో అందుబాటులో ఉంటూ వారియొక్క ఆర్థిక అవసరాలను తీరుస్తూ,గౌడల అభ్యున్నతికి తోడ్పడుతామన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పులిముత్తి లింగం గౌడ్,గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షులు తాళ్లపెల్లి హేమాద్రి గౌడ్,కౌండిన్య పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి గడిల మహేందర్ గౌడ్,సర్దార్‌సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి కుమార్ గౌడ్,న్యాయసలహాదారులు బండపల్లి వెంకన్న గౌడ్,గౌడ సంఘం నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతి ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి



గూడూరు, జూలై 10, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల డిమాండ్లను పరిశీలించి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీనియర్, జూనియర్ పంచాయతి కార్యదర్శులు సంఘం మండల నాయకులు విజ్ఞప్తి చేసారు. మండలంలోని గ్రామపంచాయతి ఉద్యోగులు జెఏసి ఆధ్వర్యంలో గూడూరులో చేపట్టిన సమ్మె సోమవారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. కాగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన పంచాయతి కార్యదర్శుల సంఘం నాయకులు సమ్మెకు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తున్న పంచాయతి కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్న వారి డిమాండ్ న్యాయ సమ్మతమేనన్నారు. గ్రామాలనీ పరిశుభ్రంగా ఉంచడానికి తెల్లవారింది మొదలు పొద్దంతా పని చేసే కారి ్మకులకు చెల్లిస్తున్న వేతనాలు ప్రస్తుత జీవన ప్రమాణాలకు అనుగుణంగా లేకుండా ఉన్నాయన్నారు. కనీస వేతనాల చెల్లింపులతో పాటు పంచాయతి ఉద్యోగులు ప్రభుత్వం ముందుంచిన తమ సమస్యలన్నింటికీ ప్రభుత్వం పరిష్కారం చూపాలని కోరారు. శిబిరాన్ని సందర్శించిన వారిలో సీనియర్ పంచాయతి కార్యదర్శులు అలీ, ఆర్, శ్రీనివాస్, మల్లేష్, జెపిఎస్‌ల సంఘం మండల కార్యదర్శి రమేష్‌లు ఉండగా శిబిరంలో జెఏసి నాయకులు బత్తుల వెంకటయ్య, మొయినొద్దీన్ ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతి కారి ్మకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కస్తూర్బా గురుకులానికి ఫ్యాన్లు అందజేత



గూడూరు, జూలై 10, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకులానికి మండలంలోని ఊట్ల శివారు సరస్వతినగర్‌కు చెందిన బోడరాందాస్, వి జగన్నాథుల ఆధ్వర్యంలో నాలుగు సీలింగ్ ఫా ్యన్లు అందజేసారు. ఈ మేరకు సోమవారం గురుకులానికి వెళ్లిన వీరు ఫ్యాన్లను గురుకులం ఎస్ఓ మమతకు అందజేసారు. అదేవిధంగా తమ అభ్యర్థన మేరకు గురుకులం ప్రాంగణంలో గత కొన్ని సంవత్సరాలుగా పని చేయకుండా ఉన్న బోరింగ్ విశయాన్ని స్థానిక ఎంపిటిసి సరితభగవాన్ దృష్టికి తీసుకుపోగా వారు దానికి మరమ్మతులు చేయించి పని చేసే విధంగా చేసారని, మండలంలోని పాటిమీదిగూడెం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వాంకుడోతు గోపినాథ్ తన స్వంత ఖర్చుతో గురుకులం ప్రాంగణంలో మొరం పోయించి చదును చేయించారని ఎస్ఓ మమత తెలిపారు. గురుకులం బాలికల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సహకరించిన వీరందరికి మమత ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగ్‌తో మెరుగైన అవకాశాలు



– కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయానికి నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ బెంగళూరు వారు కాకతీయ విశ్వవిద్యాలయానికి ఏ ప్లస్ గ్రేడ్ ప్రకటించడం యూనివర్సిటీకే ఈ ప్రాంతానికి గర్వకారణం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయం ప్రధాన పరిపాలన భవనంలోని సమావేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రారంభించి నాటినుంచి నేటి వరకు అనేక అభివృద్ధి బాటలో పయనిస్తుందని, విద్యాబోధన పరిశోధన మౌళిక వసతుల కల్పనలో అభివృద్ధిలో ముందుకు పోతుందన్నారు. నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ అధికారిక ప్రకటన గత శనివారం సాయంత్రం 6గంటలకు సమాచారం తెలియచేశారన్నారు. నాకు ఏప్లస్ గ్రేడ్‌రావడం వల్ల దేశంలో ఉన్న సంస్థల నుంచి ఎక్కువ నిధులను సేకరించడానికి అవకాశం ఉంటుందని, అదేవిధంగా కాకతీయ విశ్వవిద్యాలయం స్వతంత్రంగా కొత్తకొత్త కోర్సులను ప్రారంభించేందుకు అధికారం ఉందన్నారు. ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకుని యూనివర్సిటీలో పెరిగిపోతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని హాస్టల్ వసతి ఇతర మౌళిక వసతుల కల్పనకు తగు చర్యలు చేపడుతామని, పదికోట్ల ఖర్చుతో ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం చేపడుతామని అదేవిధంగా రాష్ట్రంలో 33గిరిజన తెగలు ఉన్నాయని, వీటిపై గిరిజన అధ్యయన చేపడుతామన్నారు. కేయూ భూమిని రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తామని భూమిని రక్షించడానికి చుట్టు ప్రహరీగోడ నిర్మాణం చేపడుతామన్నారు. రెండుకోట్ల జెన్‌కో సహాయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం చపపడుతామన్నారు. కేయూని అన్నిరంగాల్లో బలోపేతం చేయుటకు పటిష్టమైన చర్యలు చేపట్టుటకు తగిన ప్రణాళికలు రూపొందిస్తామని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయంలోని స్టడీ సెంటర్ల ద్వారా ముఖ్యంగా కె హబ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి టిహబ్ అనుసంధానంతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. డిసెంబరు 2023లో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నిర్వహిస్తామన్నారు. ఏదేమైనా కేయూ కు ఏప్లస్ గ్రేడ్ రావడం అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఉపకులపతి ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. సమావేశంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్, ఐక్యూ ఏసీ అధికారి ఆచార్య నరసింహాచారి పాల్గొన్నారు.

## ఎంపిటిసి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

గంగారం, జూలై 10, ప్రభాతవార్త



మండలంలోని పందెం గ్రామానికి చెందిన ఎంపిటిసి పూనెం భ్రద్ర మ్మ భ్రా ఖా క ర న్న కుమారుడు కోటేశ్వర్‌రావు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణానికి గురికాగా సోమవారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎంపిటిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కోటేశ్వర్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం మండలాల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, జెడ్పీటీసీ ఈసం రమసురేష్, వైస్ఎంపిపి ముడిగ వీరభద్రపోతయ్య, మడగూడెం సర్పంచ్ చంద వెంకటలక్ష్మిమహేందర్, మాజీ సర్పంచ్ యాప భద్రక్క, వజ్జ నర్స్ యా పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి జాతీయస్థాయి పరీక్షలో ర్యాంక్



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :

యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న విద్యార్థి కె.శివ జాతీయస్థాయిలో నిర్వహించే నిమ్‌సెట్ ద్వారా ర్యాంకు సాధించి ఎన్ఐటీ వరంగల్‌లో ఎంసీఏలో సీటు సాధించాడు. అని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్ టి.నాగయ్య, డా.రవికుమార్, డా.మంజుల, డా.శ్రీలక్ష్మీ విద్యార్థిని అభినందించారు. కాగా, శివ నిజాంబాబాద్ జిల్లాలోని ఒక మారుమూల గ్రామానికిచెందిన వాడని తెలిపారు.

## 18నుంచి ఫామ్ డి పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :

కేయూ పరిధిలో ఫామ్ డి మూడవ నాల్గవ, ఐదవ సంవత్సరం పరీక్షలను ఈనెల 18నుంచి నిర్వహిస్తామని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. మూడవ సంవత్సరం పరీక్షలు ఈనెల 18, 21, 25, ఆగస్టు 1, 3వ తేదీలలో, నాల్గవ సంవత్సరం పరీక్షలు ఈనెల 19, 22, 26, 31, ఆగస్టు 2,4,7వ తేదీలలో, ఐదవ సంవత్సరం పరీక్షలు ఈనెల 20, 24, 27తేదీలలో నిర్వహిస్తామని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

## వీసీ, రిజిస్ట్రర్లకు అభినందనలు తెలియచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :

కేయూకి ఏప్లస్ గ్రేడ్ వచ్చిన సందర్భంగా సోమవారం రోజున వీసీ చాంబర్ దగ్గర వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొ.శ్రీనివాసరావులకు కేయూ కాంట్రాక్టు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్, ఆర్‌డి.ప్రసాద్, డా.మధుకర్‌రావు, డా.అనిల్‌కుమార్, డా.వీణ, జరుపుల చందులాల్, స్వప్న, ప్రసన్నలక్ష్మీ, కల్పన, దయాకర్, కుమారస్వామి, భాగ్యలక్ష్మీ, సంతోష్ పాల్గొన్నారు.



## సీత్లా పండుగ ఘనంగా నిర్వహించాలి

గంగారం, జూలై 10, ప్రభాతవార్త

మండలంలోని జంగాలపల్లి గ్రామంలో ఈనెల 11న జరుపుకునే సీత్లాభవాని పండుగ (దాటుడు పండుగ)ను గ్రామస్తులంతా ఘనంగా నిర్వహించాలని ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షుడు బోడ శంకర్ కోరారు. బంజారజాతి అత్యంత పవిత్రంగా జరుపుకునే సీత్లా పండుగ ద్వారా గ్రామంలో పాడి పంటలు బాగుండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని వేడుకుంటారన్నారు. గ్రామస్తులంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా దేవతలకు మొక్కుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు రవి, బానోతు శివరాం, సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ, సుమన్, బాలు, శ్రీను పాల్గొన్నారు.

# కడియం వాళ్ల అమ్మ పద్మశాలి

బైండ్ల కులంలో పెరిగి ఎస్సీగా మారాడు

రేవంత్‌రెడ్డితో మిలాఖత్ అయ్యాడు

శ్రీహరి మాదిగలను శత్రువులుగా చూశాడు

ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 10 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో జడ్పీటీసీ, ఎంపీపీలు ప్రమాణస్వీకారం చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున సోమవారం వారికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన సర్వేలో అభివృద్ధిలో నియోజకవర్గం నాల్గవ స్థానంలో ఉందని పేర్కొన్నారు. దేవాదుల సృష్టికర్త అని కడియం అంటున్నారు రీ డిజైన్ ఇంజనీరింగ్‌పై అవగాహనతో కాళేశ్వరం పూర్తిచేశారు తప్పా దేవాదుల పూర్తి చేశాను అనడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. టీడీపీ హయాంలో తట్ట మట్టి తీయకుంటే తాను పిండాలు పెట్టి నిరసన వ్యక్తంచేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ రీ డిజైన్ చేసి వంద టీఎంసీల నీరు మళ్లీస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడా లేని రిజర్వాయర్లు నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నాయని ఘన్‌పూర్‌కు వంద బెడ్‌రూంల హాస్టల్ మంజూరు అయ్యాయని, 1978నుంచి ఘన్‌పూర్ ఎస్సీ రిజర్వేషన్‌గా ఉందని అన్నారు. తాను మాదిగ అని నియోజకవర్గంలో 85వేల మంది ఎస్సీలు ఉంటే 68వేల మంది మాదిగలు ఉన్నారన్నారు. దళితునిగా చెప్పుకుని కడియం దళిత దొరగా ఉండి 14సంవత్సరాలు కాబినెట్ మినిష్టర్‌గా ఉండి అభివృద్ధి చేయలేదని, మినిస్టర్‌గా ఉన్నన్నీ రోజులు ఘన్‌పూర్ వైపు చూడలేదని ఎద్దేవా చేశారు. తనహయాంలో 16వేల ఇండ్లు ఎస్సీలకు మంజూరు చేశానని తెలిపారు. శ్రీహరి గత 60ఏండ్ల నుంచి ఎస్సీ రిజర్వేషన్‌ను వాడుకోవడం జరిగిందని, వాళ్ల అమ్మ పద్మశాలి, బైండ్లకులంలో పెరిగి ఎస్సీగా మారడం జరిగిందని ఆరోపించారు.దీనిపై చర్చ జరగాలని, కడియం అసలు సిసలైన బైండ్ల కాదని, కడియం నిజం నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. 14సంవత్సరాలు కాబినెట్‌లో ఉంటే దళితులను ఎదుగనివ్వలేదని తెలిపారు. రేవంత్‌రెడ్డితో ములాకత్ అయి వర్ధన్నపేటకు కావ్యకు టికెట్ ప్రయత్నం చేశాడని కడియం శ్రీహరి ఒంటెద్దు పోకడతో ఎమ్మెల్యేకు తెలువకుండా స్థానిక నాయకులకు తెలియకుండా శిలాఫలకాలు పెట్టకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాడని విమర్శించారు. ఆయన జీవిత కాలంలో మాదిగలను శత్రువులుగా చూశాడని, లింగంపల్లి ప్రాజెక్టు కట్టాలని ప్రజలు అంటే ఆ కమిషన్‌లతో ఇల్లు కట్టుకున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎంపీపీలు జడ్పీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వినతులు స్వీకరణ



**భూపాలపల్లి, జూలై10, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌస్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుటకు చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత పాల్గొన్నారు.

## జిసిసి పెట్రోల్ బంక్‌లో అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** మండలంలోని ముప్పనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బోరుగూడెం వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ నందు సీసీ కెమెరలు పని చేయడం లేవని, పలువురు ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతుంది. ఇదే బంకులో గతంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో అవినీతికి పాల్పడం జరిగిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జీసీసీ అధికారులు స్పందించి సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని అధికారులను ప్రజలు కోరుతు న్నారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే గతంలో జరిగిన అవినీతి మళ్లీ జరిగే అవకాశం ఉందని, తక్షనమే అధికారులు స్పందించాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.



## వార్త కథనంతో కదిలిన అధికార యంత్రాంగం

రైతుల సమస్యకు పరిష్కారం చూపిన అధికారులు



**ఐనవోలు,జూలై10,ప్రభాతవార్త**

మత్తడి భూమి ఆక్రమణ... ఆందోళనలో రైతన్నలు అనే శీర్షికతో సోమవారం వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి అధికార యంత్రాంగం కదిలివచ్చారు. మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 507లో గల కోమటికుంటలోని మత్తడి ప్రాంతాన్ని సమీప రైతు ఆక్రమించుటకు ప్రయత్నిస్తున్న తరుణంలో మత్తడికి దిగువ ప్రాంత ఆయకట్టు రైతులు కుంట భూమి ఆక్రమణతో పంట పొలాలు నీట మునుగుతాయని ఆందోళనకు గురవుతున్న విషయం సోమవారం వార్తదినపత్రికలో కథనం ప్రచురితమైంది. వార్త కథనానికి స్పందించిన తహశీల్దార్ రాజేష్, పర్వతగిరి సీఐ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై గుగులోతు వెంకన్నలు కక్కిరాలపల్లి గ్రామ కోమటికుంటను సందర్శించి పరిశీలించారు. జిల్లా సర్వేయర్ మత్తడి వరకు సూచించిన సరిహద్దులు వారు ఇచ్చిన సర్వే రిపోర్ట్ ఆధారంగా పట్టా భూమిగా నిర్దేశించి తహశీల్దార్ రైతులకు తేల్చి చెప్పారు. సర్వేనెంబర్ 504లో గల పట్టాదారు పిన్నింటి వెంకటేశ్వర్‌రావుకు అధికారులు నచ్చజెప్పి మత్తడి నీరు యధావిధిగా వెళ్లే విధంగా సరిహద్దులు ఏర్పాటు చేశారు. దీంతో రైతులు అధికారులకు, ప్రభాతవార్తకు కృతజ్ఞతలు తెలిపారు. సందర్శించిన వారిలో సర్పంచ్ కంజర్ల రమేష్, ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్, మండల సర్వేయర్ శ్రీకాంత్, వీఆర్ఏ సుధాకర్, కానిస్టేబుల్స్ తదితరులు ఉన్నారు.

# గ్రీవెన్స్‌లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమీషనర్

గ్రీవెన్స్ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

గ్రీవెన్స్ వినతులను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం

సమీక్ష సమావేశంలో అధికారుల తీరుపై కమీషన్ అసహనం

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా.. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించిన కమీషనర్ మాట్లాడుతూ సులభంగా పరిష్కారం అయ్యే సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని , దరఖాస్తు దారుడు కార్యాలయం చుట్టూ తిరగకుండా వేగవంతంగా పరిష్కరించే దిశగా అధికారులు చొరవ చూపాలని ప్రతి నెల 3వ శనివారం వివిధ విభాగాల అధికారులు ఆయా విభ్యాగ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలని, ఆ ఆఫీస్ ఫైళ్ల, టప్పు,ఆ ఫ్ ద్వారా వచ్చు ఫిర్యాదులపై రివ్యూ నిర్వహించాలని వివిధ విభాగాలు సమన్వయంతో పరిష్కరించాల్సి న సమస్యలను సమిష్టిగా పరిష్కరించాలని పన్ను వసూళ్లకు సంబంధించిన డిమాండ్ నోటీసులను బుధవారంలోగా అందేలా చూడాలని ఒక వేళ అందించని పక్షంలో వాటిని అందజేస్తే కొరియర్ పోస్టు ద్వారా యాజమాన్యాలకు అందజేయడం జరుగుతోందని అందజేత సమాచారాన్ని ఎస్ఎంఎస్ రూపంలో తెలియజేయడం జరుగుతుందన్నారు. స్వచ్ సర్వేక్షన్‌కు సంబంధించి నగర పరిస్థితుల గురించి సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వాల్సి న అవసరం ఉందని ఇందుకోసం మెప్మాకు సంబంధించి ఎస్ఎల్ఎఫ్‌లు స్వయం సహాయక మహిళా బృందాలతో సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయాలు తెలిపేలా ప్రోత్సహించాలని, వర్షాకాలం పూర్తిస్థాయిలో ఇంకా మొదలవలేదని పెండింగ్‌లో ఉన్న డీ-సిల్టేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, ఏర్పాటు చేసిన బృందాలు అప్రమత్తంగా ఉండాలని నోటీసులతో పరిపెట్టకుండా ఆయా డివిజన్ల వారిగా ఏసీపీలు చొరవ తీసుకొని శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపు ప్రక్రియ మొదలు పెట్టాలని, సెల్లార్‌లు కలిగి ఉన్న యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వాలని, టిఎస్ బిఎస్ పెండన్సీ దరఖాస్తులను డిప్యూటీ కమీషనర్లు, మానిటరింగ్ చేయాలని టీసీలకు చేయూత అందించడానికి అందజేసే లక్ష రూపాయల ఆర్థిక సహాయం సంబంధ దరఖాస్తులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేసిన సిబ్బందిని కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు టౌన్‌ప్లానింగ్ 24, ఇంజనీరింగ్ 15, హెల్త్ అండ్ సానిటేషన్ 5, ప్రాపర్టీ ట్రాక్ రెవిన్యూ 16 వాటర్ 2, మొత్తం 62 విభాగాల వారిగా అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఇన్చార్జ్ అదనపు కమీషనర్ అనిసూర్, రషీద్, ఆర్ఎఫ్‌వో పాపయ్య, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణారావు, సీఎంహెచ్‌వో డా.రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, జోనా ఎంహెచ్‌వో జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





